


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 22-08-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 299 పేజీలు : 8 వెల : 1 రూపాయి




# రాష్ట్రంలో కోవిడ్ ఆసుపత్రులు పెంపు

### స్పెషలిస్టులను, డాక్టర్లను వీలైనంత త్వరగా అందుబాటులో ఉంచాలి

### కోవిడ్ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి

### హెూంక్వారంటైన్‌లో ఉన్నవారికి సేవలు సక్రమంగా అందాలి

### కోవిడ్-19 పై ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం



అమరావతి: కోవిడ్-19 పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ, కోవిడ్-19 ఆస్పత్రుల సంఖ్యను 138 నుంచి 287కు పెంచినట్లు తెలిపారు. స్పెషలిస్టులను, డాక్టర్లను వీలైనంత త్వరగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. కోవిడ్-19 కార్యక్రమాల్లో తాత్కాలికంగా నియమిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు పెంచాలని సీఎం జగన్ ఆదేశించారు. కోవిడ్ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు లోపాలను, సిబ్బంది కొరతను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అందిస్తున్న సేవలకు అనుగుణంగా కోవిడ్ ఆస్పత్రులకు రేటింగ్ ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఉన్న 287 ఆస్పత్రుల్లో అన్ని రకాల సదుపాయాలు, సరైన సంఖ్యలో వైద్యులు, సిబ్బంది సంతృప్త స్థాయిలో ఉండాలని, నిరంతరం ఆస్పత్రుల్లో ప్రమాణాలను పర్యవేక్షించాలని చెప్పారు. కాల్ సెంటర్‌లతో పాటు ఆస్పత్రుల్లోని హెల్ప్ డెస్క్‌లు సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. ఇంకా సీఎం జగన్ మాట్లాడుతూ, ' చికిత్స తీసుకుంటున్నవారికి మంచి భోజనం అందించాలి, హెూంక్వారంటైన్‌లో ఉన్నవారికి సేవలు సక్రమంగా అందాలి. మందులు ఇవ్వడం, చికిత్స అందించడం, వారి సందేహాలకు ఎప్పటికప్పుడు సమాధానాలు ఇచ్చే వ్యవస్థ సక్రమంగా ఉండాలి. ఆరోగ్యశ్రీ కింద వచ్చే పేషెంట్లకు అత్యుత్తమ సేవలు అందాలి. మనం ఆస్పత్రులకు వెళ్లినప్పుడు ఎలాంటి సేవలు కోరుకుంటామో ఆ విధానాలు కచ్చితంగా అమలు కావాలి. రిఫరల్ ప్రోటోకాల్ చాలా స్పష్టంగా ఉండాలి. విలేజ్, వార్డు క్లినిక్స్ నుంచి ఈ ప్రోటోకాల్ అమలు జరగాలి. ఆరోగ్యశ్రీ సేవల సమాచారం తెలుసుకునేందుకు, ఏవైనా ఫిర్యాదులు చేసేందుకు ఒక కాల్‌సెంటర్ ఉండాలి.

తరువాయి 2లో..

## వినాయక చవితి శుభాకాంక్షలు



అమరావతి : వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఎదురవుతున్న ఆటంకాలు, విఘ్నాలన్నీ తొలగిపోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## టీచర్ల బదిలీలపై విద్యాశాఖ కసరత్తు

- సీఎం ఆమోదానికి ఫైల్
- ఖాళీల ప్రకారం బదిలీలు

అమరావతి: రాష్ట్రంలో టీచర్ల బదిలీలకు సంబంధించి విద్యాశాఖ ప్రభుత్వ ఆమోదానికి దస్త్రం (ఫైలు)ను పంపింది. ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే బదిలీలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. వెబ్‌కౌన్సెలింగ్ ద్వారా ఈ బదిలీలు చేపట్టనున్నారు. టీచర్లకు స్కూళ్ల ఎంపిక ఆప్షన్ల నమోదు నుంచి బదిలీ ఉత్తర్వులు జారీ వరకు పూర్తి ప్రక్రియలను ఆన్‌లైన్లోనే నిర్వహించాలని విద్యాశాఖ భావిస్తోంది. ఇక బదిలీలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అనేక అంశాలపై నిర్ణయాలు చేపట్టాల్సి ఉన్నందున ముందుగా అందుకు సంబంధించిన కసరత్తును అధికారులు చేపట్టారు. ఖాళీల వివరాలతో పాటు ఇతర అంశాలను సేకరించి సిద్ధం చేసుకోవాలని అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి మండలస్థాయి నుంచి వివరాల సేకరణ ప్రక్రియను చేపట్టారు.

-హేతుబద్ధీకరణ, తప్పనిసరి బదిలీ, పదోన్నతి, రాజీనామా, పదవీవిరమణలతో అయ్యే ఖాళీల జాబితాలను పంపించాలని విద్యాశాఖ క్షేత్రస్థాయి అధికారులకు సూచించింది.

-అనధికారిక సెలవు, గైర్హాజరులో ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను ఖాళీలుగా చూపించాలని

తరువాయి 2లో..

### శ్రీశైలం భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో

# అగ్ని ప్రమాదం

### తొమ్మిది మంది మృతి

### శ్రీశైలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని విచారం

### కొనసాగుతున్న సహాయక చర్యలు



శ్రీశైలం : తెలంగాణ పరిధిలోని శ్రీశైలం ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతోంది. మొత్తం 9 మంది ప్రాణాలు కోల్పోగా.. ఇప్పటి వరకు మూడు మృతదేహాలను వెలికితీశారు. మృతులను ఏఈ మోహన్‌కుమార్, ఏఈ ఉజ్మ ఫాతిమా, ఏఈ సుందర్‌గా గుర్తించారు. సహాయక చర్యల్లో సీఐఎస్ఎఫ్, ప్రత్యేక బృందాలు పాల్గొన్నాయి. దట్టమైన పొగలు అలముకోవడంతో పలువురు సీఐఎస్ఎఫ్ సిబ్బంది అస్వస్థతకు గురవుతున్నారు. జల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రంలో గురువారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. తొలుత ప్యానల్ బోర్డులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి జలవిద్యుత్ కేంద్రం మొత్తం వ్యాపించాయి. ప్రమాదం జరిగిన సమయంలో విద్యుత్ కేంద్రంలో 30 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో 15 మంది సొరంగ మార్గం ద్వారా బయటపడగా.. సహాయక సిబ్బంది మరో ఆరుగురిని రక్షించారు. మిగిలిన తొమ్మిది మంది లోపలే చిక్కుకు పోయారు. విద్యుత్ కేంద్రంలో చిక్కుకుపోయిన సిబ్బంది ఎలా ఉన్నారోనని వారి కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఏ క్షణం

తరువాయి 2లో..

## దేశంలో 29 లక్షలు దాటిన కరోనా కేసులు

న్యూఢిల్లీ: దేశంలో కరోనా మహమ్మారి కోరలు చాచింది. వైరస్ విజృంభణతో ప్రతిరోజు భారీగా పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. దీంతో దేశంలో కరోనా కేసులు 29 లక్షల మార్కును దాటాయి. దేశంలో గత 24 గంటల్లో కొత్తగా 68,898 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో మొత్తం కరోనా కేసులు 29,05,824కు చేరాయి. ఇందులో 6,92,028 కేసులు యాక్టివ్‌గా ఉండగా, 21,58,947 మంది బాధితులు కోలుకున్నారు. నిన్న ఉదయం నుంచి కరోనాతో 983 మంది మరణించారు. దీంతో కరోనా మరణాల సంఖ్య 54,849కి పెరిగిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రకటించింది.




# నేటి నుంచి పులిచింతల నుంచి నీటి విడుదల

అమరావతి : రాష్ట్రంలో వరుసగా రెండో ఏడాది కూడా జలకళ సంతరించుకున్న నేపథ్యంలో రైతుల కళ్లలో ఆనందం వెల్లువిరిస్తోంది. భారీ వర్షాలతో ప్రాజెక్టులు నిండు కుండల్లా మారాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగు పెట్టిన వేళా విశేషంతో ప్రాజెక్టులన్నీ నిండుతున్నాయని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఏడాది రాష్ట్రంలో 12 జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైందని, శనివారం పులిచింతల నుంచి నీరు విడుదల చేస్తామని తెలిపారు. గత నెల 27 నుంచి పోతిరెడ్డి పాడు ద్వారా నీటిని విడుదల చేస్తున్నామని, రాయలసీమలోని అన్ని ప్రాజెక్టుల్లో నీటిని నింపుతామని మంత్రి స్పష్టం చేశారు. శు



క్రవారం మంత్రి అనిల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... 'రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా కరువుకి శాశ్వత పరిష్కారం చూపుతాం. రాయలసీమ లిఫ్ట్ టెండర్లు పూర్తి చేశాం. ఎన్ని అడ్డంకులు సృష్టించిన సీఎం జగన్ పూర్తి చేసి చూపిస్తారు. నీటి పంపకాల్లో మాకు వివాదాలు అవసరం లేదు. ఏపీకి రావాల్సిన వాటా నీటిని మాత్రమే వినియోగించుకుంటాం. గోదావరి వరద వలన ఎక్కడా గండి పడలేదు. వరదను సమర్థవంతంగా ఎదుర్కోగలిగాం.

సీఎం జగన్ వస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని రుజువైంది. గోదావరి వరదపై ప్రతిపక్ష టీడీపీ చౌకబారు ఆరోపణలు చేస్తోంది. క్లిష్ల సమయంలోనూ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు హైదరాబాద్ వెళ్లి దాక్కున్నారు.

# నేడు ఇంటిలోనే వినాయక చవితి

- కోవిడ్ దృష్ట్యా ఇంట్లోనే నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పిలుపు

- మండపాలు, సామూహిక పూజలకు అనుమతి లేదు

శ్రీకాకుళం : నేడు వినాయక చవితి. గతంలో వినాయక చవితి అంటే వీధి, వాడ అంతటా హడావిడి కనిపించేది. అయితే కోవిడ్ 19 దృష్ట్యా వైరస్ వ్యాప్తి నివారణలో భాగంగా పూజలు ఇంటి వద్దనే చేసుకోవాలని జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం పరిమితులు విధించింది. ఈ ఏడాదిలో అన్ని పండగలూ మతాలకు అతీతంగా ఇంటిలోనే నిర్వహించుకోవడం జరిగింది. అందులో భాగంగా వర సిద్ధి వినాయకుని పూజలు సైతం ఇంటి వద్దనే నిర్వహించు కొనుటకు ప్రజలు అందరూ సన్నద్ధులయ్యారు. బహిరంగ ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేసి వినాయక చతుర్థి పూజలు నిర్వహించరాదని కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ జె నివాస్ వారం రోజులు క్రితమే ప్రకటించగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విదితమే. సామూహిక పూజా కార్యక్రమాలు, అధిక సంఖ్యలో భక్తుల సందర్శన వలన వైరస్ వ్యాప్తి అధికం అయ్యే అకాశాలు ఎక్కువ కానున్నందున బహిరంగ ప్రదేశాల్లో మండపాల నిర్వహకు అనుమతించ లేదు. శ్రీకాకుళం పట్టణంలో వైరస్ వ్యాప్తి అధికంగా ఉండటంతో మరిన్ని ముందస్త చర్యలు చేపట్టడం జరిగిన విషయం విదితమే. ప్రతి ఒక్కరూ ఇంటిలోనే పూజలు నిర్వహించుకుని కుటుంబ సభ్యులు అందరూ ఆరోగ్యంగా, క్షేమంగా ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వైరస్ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించాలని, అత్యవసర పరిస్థిల్లో మినహా బయటకు రావద్దని సూచిస్తూ బయటకు వచ్చిన వ్యక్తులు విధిగా మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, చేతులను శుభ్రపరచుకోవాలని కోరారు. ఫేస్ షీల్డ్ లను ధరించుట అలవాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా 80 శాతం మేర వైరస్ కు గురి కాకుండా ఉండగలమని చెప్పారు.

# ఆర్ఎస్ఎ ఆధ్వర్యంలో మట్టివినాయక ప్రతిమలు పంపిణీ




మధురవాడ : మహా విశాఖ 5వార్డ్ పరిధి మధురవాడ స్వతంత్రనగర్ లో ఆర్.ఎస్.ఎ స్వతంత్రనగర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వాసం సంతోష్(మాస్టర్ మణి), సిహెచ్.శ్రీనివాస్, సిహెచ్ మురళి, సత్యనారాయణ (కిరాణా షాప్) వారి ఆర్థిక సౌజన్యంతో వినాయక చవితి సందర్భంగా మట్టివినాయక ప్రతిమలుపంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పీఎంపాలెం ట్రాఫిక్ సిఐ టి.వి.విజయ్ కుమార్ హాజరై స్థానికులకు పంపిణీ చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ...

దేవతలలో ఆదిగురువు అయిన వినాయకుని పూజించడం హిందువుల సాంప్రదాయమని అలాగే మట్టి ప్రతిమలతో పూజలు చేయడం వలన కాలుష్యంను నివారించగలమని తెలిపారు, ప్రత్యేక అతిథిగా విచ్చేసిన సచివాలయ మహిళా,శిశుసంక్షేమ మహిళ పోలీస్ లక్ష్మీరాధిక మాట్లాడుతూ మనం జరుపుకునే పండగలలో ఎంతో ముఖ్యమైనది వినయకచవితి అని,మనం ఏఒక్క శుభకార్యాలు చేసిన మొట్టమొదటిగా కొలిచి పూజలు చేసేది గణపతికేనన్నారు. ఆర్.ఎస్.ఏ యూత్ అధ్యక్షుడు పోలిమాటి సునీల్ మాట్లాడుతూ కరోనా వ్యప్తి ఎక్కువుగా ఉండటంవల్ల అధికారుల అదేశాలమేరకు ఈ సారి గణపతి నవరాత్రులను ఎవరికి వారు వాళ్ళవాళ్ళ ఇంటివద్దనే భక్తిశ్రద్ధలతో కరోనా నియమనిబంధనలు పాటిస్తూ జరుపుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మరియు ఆర్.ఎస్.ఎ స్వతంత్రనగర్ యూత్. కార్యదర్శి అధికార్ల కాళిదాసు, ఉపాధ్యక్షులు హరి, నాగరాజు,బుజ్జి ప్రసాద్, కేశవ, బాలుపాత్రో,శివ, శశి,ప్రసాద్, చిన్న,కుమార్, సంతోష్,అనిల్ తదితరులు పోలోగోన్నారు.

# పలు ప్రభుత్వ భవనాలకు శంకుస్థాపనలు



సంతబొమ్మాళి: మండలంలోని నర్సాపురం గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లీనిక్ సెంటర్లను శంకుస్థాపన చేశారు. అలాగే నందిగాం మండలం పెద్దలవునిపల్లి గ్రామం లో సచివాలయ శంకుస్థాపన , పాలవలస గ్రామంలో జెండా ఆవిష్కరణ , కర్లపూడి గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహన్ని ఆవిష్కరించిన మన ప్రియతమ నేత టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ దువ్వాడ శ్రీనివాస్ మరియు కిల్లి కృపారాణి . ఈ కార్యక్రమంలో భాగంగా నందిగాం , సంతబొమ్మాళి మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



# 1500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



లంకెలపాలెం: లంకెలపాలెం ఏలేరు కాలువ సమీపంలో సారా తయారీ కి నిల్వ ఉంచిన బెల్లం ఊట ను పరవాడ పోలీసులు శుక్రవారం ధ్వంసం చేశారు. ఏలేరు కాలువను అనుకుని ముళ్ళ పొదల్లో పాతిపెట్టిన 18 డ్రమ్ములను వెలికితీసి అందులోని 1500 లీటర్ల బెల్లం ఊట ను కాలువలో పారబోసారు. సారా తయారు చేయడం, విక్రయించడం గాని చేస్తే చర్యలు తప్పవని సిఐ ఉదయ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కె. రవికుమార్, జి రామునాయుడు, బి సంతోష్, టి రామారావు, కే శ్రీను పాల్గొన్నారు.

## సి.యం స్ఫూర్తి - సొంత ఖర్చుతో సిసి టివి

శ్రీకాకుళం : ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి ప్రభుత్వ కార్యాలయాలలో పారదర్శకంగా సేవలు అందాలనే పిలుపు ఆ అధికారికి స్ఫూర్తినిచ్చింది. ప్రజలకు మంచి సేవలు అందించాలనే ఆశయం మరోసారి స్ఫురణకు వచ్చింది. తన కార్యాలయంలో జవాబుదారితనం, పారదర్శకత ఉండాలనుకున్నారు. అందుకు అనుగుణంగా శ్రీకాకుళం కర్మాగారాల తనిఖీ అధికారి పి.చిన్నారావు వ్యవహరించారు. ముఖ్య మంత్రి తరచూ చెపుతున్న కార్యక్రమానికి ఒక రూపం ఇవ్వాలనుకున్నారు. వెంటనే శ్రీకాకుళం శాంతినగర్ కాలనీలోగల ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కార్యాలయంలో సొంత ఖర్చులతో సిసి టివి ఏర్పాటు చేసారు. సిసి టివి వినియోగం అనుమతి కోసం కర్మాగారాల సంచాలకులకు ప్రతిపాదించారు. అనుమతులు వచ్చిన వెంటనే సిసి టివి కార్యకలాపాలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. కార్యాలయంలో ప్రతి అంశం పారదర్శకంగా, జవాబుదారీతనంగా ఉండాలనే ఉద్దేశ్యంతో సిసి టివి ఏర్పాటు చేసినట్లు చిన్నారావు చెప్పారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, కొత్త పారిశ్రామిక విధానాలను అమలు పరచుటకు పారదర్శకత ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఎటువంటి అవకతవకలకు తావు ఉండరాదని ఆయన తెలిపారు.

## యువతకు ఉచిత ఆన్ లైన కోర్సులు

శ్రీకాకుళం : యువతకు ఆన్ లైన్ కోర్సులను ఉచితంగా అందించుటకు రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ చర్యలు చేపట్టిందని యువజన సర్వీసుల శాఖ (సెట్ శ్రీ) ముఖ్య కార్యనిర్వహణాధికారి జి.శ్రీనివాసరావు శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. యువతలో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికితీయడం, వారిలో వ్యక్తిత్వ వికాసాలను పెంపొందిచడం, యువతను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలోని 15 నుండి 29 సం.ల మధ్య వయస్సు కలిగిన యువతీ, యువకులకు అవకాశాన్ని కల్పిస్తుందని చెప్పారు. ఉచిత యోగా, ధ్యానం, వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ లో అంతర్జాలము వేదికగా ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలలో భాగంగా ప్రతీ రోజు యోగా, ధ్యానం కోర్సులు నిర్వహిస్తారని, మిగిలిన అంశములను వారంలో ఒక రోజు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణా కార్యక్రమాలను రాష్ట్ర స్థాయిలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి వీరేంద్రనాథ్, బి.వి. పట్టాభిరామ్, గంపా నాగేశ్వరరావు తదితరులు నిర్వహిస్తారని వివరించారు.

**మొదటి పేజీ తరువాయి**

## శ్రీశైలం భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో అగ్ని ప్రమాదం

ఎలాంటి వార్త వినాల్సి వస్తుందోనని ఉద్యోగుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తెలంగాణ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాగర్ కర్నూల్ కలెక్టర్ శర్మన్, ట్రాన్స్‌కో సీఈ రమేశ్ తదితరులు సహాయక చర్యలను దగ్గరుడి పర్యవేక్షిస్తున్నారు. శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వేర్వేరుగా ట్వీట్లు చేశారు. రాష్ట్రపతి కోవింద్ ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ తెలుగులో ట్వీట్ చేశారు.

ప్యానల్ బోర్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడం వల్లే ప్రమాదం చోటుచేసుకుందని తెలంగాణ విద్యుత్ శాఖ స్పష్టం చేసింది. తొమ్మిది మంది మృతిచెందినట్టు అధికారికంగా వెల్లడించింది. ఇప్పటివరకు ఎనిమిదిమృతదేహాలను సహాయక బృందాలు వెలికి తీశాయనీ.. మరొకరి కోసం గాలిస్తున్నట్టు పేర్కొంది.

## రాష్ట్రంలో కోవిడ్ ఆసుపత్రులు పెంపు

ఈనంబర్‌ను అన్ని ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల్లో బోర్డుపై ఉంచాలి. పేషెంట్‌ను ట్రీట్‌చేయకుండానే అవసరంలేకుండా రిఫర్ చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామనే విషయాన్ని గట్టిగా చెప్పాలి. ఆరోగ్య ఆసరా పనితీరును కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. డెలివరీ అవగానే తల్లికి డబ్బు ఇచ్చే కార్యక్రమం అమలు ఎలా జరుగుతుందో పరిశీలించాలి. ఆస్పత్రి నుంచి తల్లి, బిడ్డ డిశ్చార్జి అవుతున్నప్పుడే డబ్బులు వారి అక్కౌంట్లో పడాలి' అని సీఎం జగన్ ఆదేశించారు.

# టీచర్ల బదిలీలపై విద్యాశాఖ కసరత్తు

పేర్కొంది. సస్పెన్షన్లో ఉన్న వారి ఖాళీలను పరిగణనలోకి తీసుకోరాదని వివరించింది.

-మరోవైపు ఆయా జిల్లాల విద్యాధికారులు ఇందుకు అనుగుణంగా వివరాల సేకరణ చేపట్టారు. యుడైస్ కోడ్ ప్రామాణికంగా పాఠశాలల్లోని ఖాళీలల వివరాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఆయా ఖాళీల సమాచారానికి కోడ్ జాగ్రత్తగా నమోదు చేయాలి. హెచ్ఆర్ఏను అనుసరించి నాలుగు కేటగిరీలుగా స్కూళ్లను చూపించాలి. ప్రభుత్వ, ఎంపీపీ, జెడ్పీ స్కూళ్ల వివరాలు మాత్రమే నమోదు చేయాలి. -సెప్టెంబర్ 1 నాటికి ఉండే ఖాళీల సంఖ్యను పరిగణనలోకి తీసుకోవాలి.

-భాషా పండితుల (లాంగ్వేజ్ పండిట్) పోస్టులు స్కూల్ అసిస్టెంటు (లాంగ్వేజెస్)గా అప్‌గ్రేడ్ అయినందున వాటిని ఎల్పీగా పేర్కొనకూడదు. -2015 నవంబర్ 18వ తేదీకన్నా ముందు తేదీల నుంచి ప్రస్తుత పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, టీచర్ల వివరాలు సమర్పించాలి. -1970 సెప్టెంబర్ 1 తరువాత పుట్టిన పురుష ఉపాధ్యాయులు బాలికల హైస్కూళ్లలో పనిచేస్తుంటే వారి వివరాలు ఇవ్వాలి.

# భారత్‌లో రికవరీ రేటు.. ఏ రాష్ట్రంలో ఎంత?



దిల్లీ: కరోనా బారిన పడి కోలుకుంటున్నవారి సంఖ్య దేశంలో రోజురోజుకీ పెరుగుతోంది. గురువారం ఒక్క రోజే రికార్డు స్థాయిలో 62,282 మంది డిశ్చార్జి అయ్యారు. 24గంటల సమయంలో ఇంతమంది కోలుకొని డిశ్చార్జి కావడం ఇదే తొలిసారి. తాజా గణాంకాలతో భారత్‌లో కొవిడ్ బారినపడి కోలుకున్నవారి సంఖ్య 21,58,946కి పెరిగినట్టు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మరోవైపు, యాక్టివ్ కేసులు, మరణాల రేటు కూడా తగ్గుతోంది. దేశంలో ప్రస్తుతం రికవరీ రేటు 74.3% కాగాబీ మరణాల రేటు 1.9%గా ఉంది.

**10 రాష్ట్రాల్లో జాతీయ సగటు కంటే ఎక్కువే..**

జూన్ 17 నాటికి రికవరీ రేటు 52.8% ఉండగా.. జులై 16 నాటికి అది 63.24%నికి పెరిగింది. తాజాగా మరింత మెరుగుపడి 74.3%గా నమోదైంది. కోలుకున్నవారి విషయంలో జాతీయ సగటు 74.3% కాగా.. పది రాష్ట్రాల్లో మాత్రం రికవరీ రేటు అంతకన్నా మెరుగ్గా ఉన్నట్టు కేంద్రం తెలిపింది. దిల్లీలో అత్యధికంగా 90.10శాతం ఉంది. 33 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 50శాతానికి పైగా రికవరీ రేటు నమోదైనట్టు వెల్లడించింది.

**తెలంగాణ 5.. ఏపీ 12..**

కరోనా రోగుల రికవరీ విషయంలో తెలంగాణ 77.4శాతంతో ఐదో స్థానంలో ఉంది. అంతకన్నా ముందు హరియాణా 84.5%, తమిళనాడు 83.50%, గుజరాత్ 79.4%తో ఉన్నాయి. అలాగే, ఆంధ్రప్రదేశ్ 72.3 రికవరీ శాతంతో 12వ స్థానంలో కొనసాగుతోంది. భారత్‌లో నిన్న ఒక్కరోజే 68,898 కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 29,05,823కి పెరిగింది. వీరిలో 21.5లక్షల మందికి పైగా కోలుకోగా.. 54,800 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం 6,92,028 యాక్టివ్ కేసులు ఉన్నాయి.

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

## - విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్.,



విజయనగరం : విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి చేతుల మీదుగా స్పార్క్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యాక్రమం శుక్రవారం నాడు విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. రాజకుమారి మాట్లాడుతూ కాలుష్య రహితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించేందుకు విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన స్పార్క్ సొసైటీ సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించారు. వివిధ రకాల రసాయనాలతో తయారు చేసిన రంగులను, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వలన ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, చెరువులు కలుషితమై, వాటిని త్రాగే జంతువులు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందన్నారు. కాబట్టి, ప్రతీ ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలతో వినాయక చవితి వేడుకలు నిర్వహించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. కోవిడ్ 19 తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఇంట్లోనే వినాయక చవితిని జరుపుకోవడం సురక్షితమన్నారు. పూజా సామగ్రి, బజారులో వస్తువులుకొనుగోలు చేసేటపుడు వ్యక్తుల మధ్య భౌతిక దూరం పాటించాలన్నారు.

అనంతరం, మట్టి వినాయక ప్రతిమలను జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బందికి మరియు పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ బి. రాజకుమారి అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం, తిరుపతి, గణేష్, గోపి, ప్రసాద్, సౌజన్య, మహేష్, డిపిఓ సూపరింటెండెంట్ సి.హెచ్.గోపీనాద్ మరియు ఇతర పోలీసు సిబ్బంది, స్పార్క్ సొసైటీ సభ్యులు పాల్గన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలు ఉచిత పంపిణీ కార్యక్రమం




విశాఖపట్నం : వినాయక చవితి పర్వదినం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ మరియు మానవ హక్కుల సంరక్షణ ధ్యేయంగా ఏర్పాటు చేయబడి నటువంటి మానవ హక్కుల సంఘం ఎన్ హెచ్ ఆర్ పీ ఫోరం , ఎలియన్స్ మేనేజ్మెంట్ కాలేజ్ మద్దిలపాలెం విశాఖపట్నం వారి సౌజన్యంతో 21 ఆగస్టు 2020న మట్టి వినాయక ప్రతిమలు ఉచిత పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈసందర్భంగా ఎన్ హెచ్ ఆర్ పి ఫోరం చైర్మన్ రామచంద్ర నాయుడు వైస్ చైర్మన్ బొడ్డేపల్లి రాము జాతీయ మహిళ ఉపాధ్యక్షురాలు లక్ష్మీ పూజారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింహాద్రి నాయుడు రాష్ట్ర కన్వీనర్ శ్రీ సత్యనారాయణ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి వినీల రాణి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి జయంతి, రంగరాజు, ఎం పోలినాయుడు మరియు ఎలియన్స్ కాలేజీ యాజమాన్యం డైరెక్టర్ కే సతీష్ ప్రిన్సిపాల్ బి శ్రీనివాసరావు కళాశాల సిబ్బంది పాల్గొని పర్యావరణాన్ని రక్షించాలని అందులో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను మాత్రమే పూజకు వినియోగించాలని కోరుతూ వివిధ పుర ప్రజలను ఉత్తేజపరిచారు మరియు ఎన్ హెచ్ ఆర్ పి ఫోరం అనేది పర్యావరణ పరిరక్షణ మానవ హక్కుల సంరక్షణ మాత్రమే కాకుండా ప్రత్యేకంగా కార్మిక హక్కుల రక్షణ లక్ష్యంగా ఏర్పడిందని పై అంశాల్లో ఎటువంటి వివక్ష నైనా నా ఎదురు ఎదుర్కొని చట్టబద్ధంగా పోరాడుతామని మానవ హక్కుల సంఘం ప్రతినిధులు ప్రకటించారు.

# ఆర్ కార్డుల బదిలీకి చొరవ చూపాలి

## - జెసీకి వినతి పత్రాన్ని అందజేసిన గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక : స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు ఆర్ కార్డ్ బదిలీ కోసం జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ఎస్ ఓ ఆఫీసు లో సిబ్బంది కొరత కారణంగా నిర్వాసితులకు ఏ పని అవ్వడం లేదని తొందరగా ఆర్ ఐ, ఇతర సిబ్బంది ని నియమించాలని జె సివేణుగోపాల్ రెడ్డిని కోరుతూ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. సాధ్యమైనంతలో సిబ్బందిని నియమిస్తామని, స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు న్యాయం చేస్తామని జె సి వేణుగోపాలరెడ్డి హామీ ఇచినట్లు తెలిపారు.

# జివియంసికి 20వేల హ్యాండ్ వాష్ సబ్బులు దివిస్ లాబ్ వితరణ

విశాఖపట్నం : జివియంసి పరిధిలో కోవిడ్-19 వైరస్ వ్యాధి నిర్మూలనకు సహాయక చర్యలలో విధులు నిర్వహిస్తున్న జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు 20000 హ్యాండ్ వాష్ సబ్బులు ఉచితంగా పంపిణీ చేయుటకు దివిస్ లాబ్ సంస్థ జనరల్ మేనేజర్ వై.యస్. కోటేశ్వరరావు దివ్య శాఖ కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు కు అందజేశారు. కోవిడ్-19 వైరస్ వ్యాధి నిర్మూలనకు ముందుకు వచ్చి సేవలందిస్తున్న వారికి సహాయ చర్యలకు దివీస్ ల్యాబ్ సంస్థ 20 వేల హ్యాండ్ వాష్ సబ్బులు వితరణ చేసినందుకు అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు దివిస్ ల్యాబ్ సంస్థ జనరల్ మేనేజర్ వైఎస్ కోటేశ్వరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వితరణ కార్యక్రమంలో దివీస్ ల్యాబ్ సంస్థ మేనేజర్ డి సురేష్ కుమార్, ప్రతినిధులు పి.అశోక్ , పి. పైడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.




# కరోనా సమయంలోను గీతం ప్రాంగణ నియామకాలు

# ఇంటి నుంచే ఉద్యోగాలు చేస్తున్న నవతరం

సాగర్‌నగర్ : కరోనా వైరస్ వ్యాప్తితో విద్యా సంస్థలు మూతపడి కేంపస్ నుంచి డిగ్రీలతో బయటకు అడుగుపెట్టి భావి జీవితాన్ని ఎంతో ఉన్నతంగా ఊహించుకున్న విద్యార్థులకు లాక్‌డౌన్ గత కొద్ది నెలలుగా అవరోధంగా నిలిచింది. వైరస్ వ్యాప్తికి ముందే ప్రాంగణ నియామకాలలో ఎంపికైన వందలాది మంది విద్యార్థులు భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్న నేపద్యంలో ఐటి కంపెనీఖల మీరు ఇంటి నుంచే ఉద్యోగం చేయండి అంటూ తీపి కబురు అందించడంతో ఇంజనీరింగ్ విద్యార్థులకు సరికొత్త భవిష్య వారిధి “వర్క్ ఫ్రమ్ హెూమ్” రూపంలో అందివచ్చింది.

ఎప్పుడూ ప్రాంగణ నియామకాలలో ముందువరసలో నిలిచే గీతం నుంచి దాదాపు 1100 మంది ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు ఉద్యోగాలు సాధించగా వారిలో పలువురు విద్యార్థులు విశాఖ నగరం నుంచే ఓ పక్క అమ్మచేతి వంటను రుచిచూస్తూ ఇంటి నుంచే ఉద్యోగం చేయడానికి శ్రీకారం చుట్టారు. దాదాపు 100 మంది వరకు విశాఖకు చెందిన గీతం విద్యార్థులు ఇంటివద్ద నుంచే ఉద్యోగం చేసే అరుదైన అవకాశం సొంతం చేసుకున్నారని గీతం ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ డైరక్టర్ గురుమూర్తి గంగాధరన్ తెలిపారు. విప్రో, వర్చ్యూషా, అమేజాన్, ఇండియన్ ఇమ్యునోలాజికల్ సిస్టమ్స్, బైజూస్, లెగాటో హెల్త్ టెక్నాలజీ వంటి సంస్థలకు గీతం విద్యార్థులు ఇంటి నుంచే సేవలు అందిస్తున్నారని ఆయన వెల్లడించారు.

విద్యార్థులకు ఆయా కంపెనీలలో ఉద్యోగం చేయడానికి వీలుగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆఖరి ఏడాది ఇంజనీరింగ్ పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించడంతో పాటు సర్టిఫికేట్‌లను సహింతం జారీ చేసింది. ఎంపికైన విద్యార్థులకు ఆయా కంపెనీలు ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వడంతో పాటు నూతన నైపుణ్యాలపై అవగాహన కలిగించడం ఇంటి నుంచి ఉద్యోగం చేయడాన్ని సరళతరం చేసిందని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు తెలిపారు.

కార్డ్‌లిటిక్స్ వంటి అమెరికన్ కంపెనీలకు గీతం విద్యార్థులు ప్రస్తుతం ఇంటి నుంచే సేవలు అందిస్తుండటం విశేషం.విశాఖకు చెందిన గీతం విద్యార్థి సిరికొల్ల ప్రముఖ ఐటి సంస్థ ఫ్లూయంట్ గ్రిడ్‌కు ఆన్‌లైన్ ద్వారా ఇంటినుంచే ఉద్యోగం చేసే అవ కాశం కల్పించిందని తెలిపారు. సంస్థ అందిస్తున్న సహకారం మరువలేని దన్నారు. ఆప్టిమైజ్డ్ సొల్యూషన్స్‌కు ఎంపికైన మరో విద్యార్థి భాను సాయి ప్రశాంత్ మాట్లాడుతూ కుటుంబంతో ఉంటూ మరోపక్క కంపెనీ సీనియర్స్ సలహాలను పాటిస్తూ ఉద్యోగం చేయడం వింత అనుభూతిని ఇస్తోందన్నాడు.

ఐటి రంగంలో సైబర్ సెక్యూరిటి అంశాలపై తనకు కంపెనీ శిక్షణ ఇంచిందని తెలిపాడు. డిఎక్స్ సి టెక్నాలజీ కి ఎంపికైన శాయి ఈశ్వర్, బైజూకు ఎంపికైన శశివీర్ తదితరులు వర్క్ ఫ్రమ్ హెూమ్ అవకాశం సరికొత్తగా ఉందని, సంస్థ అందిస్తున్న సహకారం మరవలేనిదని తెలిపారు.

రానున్న నెలలలో మరికొన్ని కంపెనీలు గీతం ఇంజనీరింగ్ ఆఖరి ఏడాది విద్యార్థులకు భారీ ఎత్తున అవకాశాలు కల్పించనున్నామని ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారి వెల్లడించారు.

# రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ ఆధ్వర్యములో

# శ్రీ గణేష్ యొక్క 1000 క్లే విగ్రహాలను మొక్కల విత్తనంతో పంపిణీ

విశాఖపట్నం : ఈ సందర్భముగా క్లబ్ అధ్యక్షులు కెప్టెన్ కాళి ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణం కూడా రోటరీపై దృష్టి సారించే ప్రాంతమని, క్లే గణేష్‌ను ఎటువంటి కృత్రిమ రంగులు లేకుండా పంపిణీ చేయడం ద్వారా మేము మా వంతు పాత్ర పోషిస్తున్నామని చెప్పారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ, పూజలు మరియు ఆచారాల తరువాత, విగ్ర హాన్ని ఒక కుండలో ఉంచి, లోపల ఒక విత్తనం ఉన్నందున నీళ్ళు పెట్టడం ద్వారా మొక్కగా మార్చవచ్చని అన్నారు. భక్తులు ఈ పంపిణి కార్యక్రమాన్ని ప్రశంసించారు మరియు అలాంటి ఉద్యమంలో భాగం కావడం సంతోషంగా ఉందని అన్నారు. పంపిణీ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎలెక్ట్ రోటేరియన్ వర్మ, రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి రోటేరియన్ రాంబాబు, కార్యదర్శి రోటేరియన్ విఠల్ ప్రసాద్, రోటేరియన్ నరసింహం పాల్గొన్నారు.




# జనసేన ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల పంపిణీ



లంకెలపాలెం : వినాయక చవితిని పురస్కరించుకొని జీవీఎంసీ 79 వ వార్డు పరిధి లంకెలపాలెంలో జనసేన ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కింతాడ ఈశ్వరరావు మాట్లాడుతూ మట్టి ప్రతిమలే పూజకు శ్రేయస్కరమన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని గుర్తు చేశారు. కరోనా వైరస్ విజృంభణ నేపథ్యంలో ప్రజలంతా ఇళ్ళల్లోనే పూజలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు వై మోహన్, మడక త్రినాథ్, కర్రి గణేష్, పూజారి రమణ, కనపర్తి రాజు, ఏలేటి శేఖర్, గుర్రం శివ, కొల్లి తరుణ్, కాత చరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూకు విచ్చేసిన గిరిజన వర్శిటీ వీసీ

## అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని కేంద్రీయ గిరిజన విశ్వ విద్యా లయం ఉపకులపతి ఆచార్య టి.వి కట్టిమణి శుక్రవారం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆచార్య కట్టమణికి ఏయూ వీసీ ప్రసాద రెడ్డి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య కట్టమణి మాట్లాడుతూ సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి దిశగా నడవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. గిరిజన విశ్వ విద్యాలయం అభివృద్ధికి ఏయూ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా కట్టమణిని ఏయూ వీసీ ప్రసాద రెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఆచార్య కట్టమణిని అభినందిస్తున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

# జర్నలిస్టులతోనే సమాజప్రగతి

## - మట్టి వినాయక విగ్రహాలనే పూజించండి

## - విజెఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా విగ్రహాలు, పుస్తకాలు, మొక్కలు పంపిణీ




విశాఖపట్నం : జర్నలిస్టులు సమాజాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని, వారితోనే సమాజప్రగతి సాధ్యమని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఇక్కడ వి.జె.ఎఫ్. వినోదవేదికలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ ఏర్పాటుచేసిన మట్టివినాయక విగ్రహాలు, వ్రతకల్ప పుస్తకాలు, మొక్కల పంపిణీలో ఎం.వి.వి. ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా అన్ని పండుగలు జర్నలిస్టులు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. ప్రభుత్వం తరపున తాము అండగా వుంటామని, జర్నలిస్టుల సంక్షేమానికి పూర్తిస్థాయిలో కృషిచేస్తామని ఎం.వి.వి. చెప్పారు. గౌరవ అతిథిగా హాజరైన జి.వి.యం.సి. ప్రధానావైద్యాధికారి డాక్టర్ శాస్త్రి మాట్లాడుతూ వినాయక చవితిని పురస్కరించుకొని ప్రతిఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందరూ ఇళ్లలోనే పూజలు నిర్వహించుకోవాలని కోరారు. కరోనా సమయంలో ప్రతిఒక్కరూ జాగ్రత్తగా వ్యవహారించాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తమ సభ్యుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమన్నారు. వినాయక చవితి పర్వదినంతో పాటు అన్నిపండుగలు జర్నలిస్టులు జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. కరోనా మార్గదర్శకాల ప్రకారం జర్నలిస్టులందరికీ స్వాతి ప్రమోటర్స్ సౌజన్యంతో విగ్రహాలు, వ్రతకల్పాలు పంపిణీ చేశామన్నారు. దీనితో పాటు మొక్కలు కూడా అందజేయడం జరిగిందన్నారు. వి.జె.ఎఫ్. కార్యదర్శి ఎస్. దుర్గారావు మాట్లాడుతూ అందరి సహకారంతోనే ఆయా కార్యక్రమాలు విజయవంతంగా చేయగలుగుతున్నామన్నారు. జర్నలిస్టుల సంక్షేమంతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తుమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. స్వాతి ప్రమోటర్స్ అధినేత మేడపాటి కృష్ణారెడ్డి, ఎ.పి. డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.వి. మహేశ్వరరెడ్డి, వై.యస్.ఆర్. సిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు వి. నవీన్‌రెడ్డి తదితరులు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. వి.జె.ఫ్. ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరరావు, దొండా గిరిబాబు, సనపల మాధవరావు, డేవిడ్‌రాజ్, శేఖరమంత్రి తదితరులు పాల్గొన్నారు.



# సొంతంగా మట్టి విగ్రహాన్ని తయారు చేసుకున్న ఎంపీ మాధవి

ఆదర్శంగా ఎంపీ మాధవి

కొయ్యూరు : అరకు ఎంపి గొడ్డేటి మాధవి తన స్వహస్తాలతో మట్టి వినాయకుడిని తయారు చేశారు. కొయ్యూరు మండలం శరభన్నపాలెంలో తన స్వగృహంలో శుక్రవారం తన ఇంటి వద్ద స్వయంగా మట్టితో గణపతి విగ్రహాన్ని తయారు చేశారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ తమ ఇంట్లో వినాయక చవితి పూజను తాను తయారు చేసిన మట్టి గణపతి విగ్రహంతోనే నిర్వహిస్తామని ఆమె తెలిపారు. తనలాగే ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలతోనే పూజలు నిర్వహించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.కరోనా నేపథ్యంలో ప్రజలు తమ ఇళ్లలోనే వినాయక చవితి పండుగను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. బహిరంగ ప్రదేశాల్లో పండగలు జరుపుకోవద్దన్నారు. కోవిడ్ విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పూజలు నిర్వహించాలన్నారు. పూజ సామగ్రి కొనుగోలు చేసేటప్పుడు మాస్కులు ధరించి భౌతిక దూరం పాటించాలని ఆమె సూచించారు. వినాయక చవితి పురస్కరించుకొని అందరికి ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు.

# విజయభాను సంపాదకీయం

## భౌతిక ఆధ్యాత్మిక విషయాల సంపుటీకరణమే సాహిత్యం

ఆయా కాలాల ప్రజల అనుభవాల, భావాల, అభిరుచుల, ఇష్టానిష్టాల, సుఖదుఃఖాల, భౌతిక ఆధ్యాత్మిక విషయాల సంపుటీకర ణమే సాహిత్యం. సాహిత్యంలో అంతర్భాగాలైన పదజాలం, సామెతలు, కవిత్వం ప్రతిదానిలోను ఏదో కొంత సాంస్కృతిక విశేషం లభించవచ్చు. కాలపరిణామంలో, ఆచార సంప్రదాయాల్లో, జీవన సరళిలో ఎన్నోరకాల మార్పు లు చోటుచేసుకోవచ్చు. కొన్ని పూర్తిగా పోవచ్చు. పాక్షికంగా మారవచ్చు. కొత్తవి ప్రారంభం కావచ్చు. వీటికి పరిసర ప్రాంతీయ భాషా సాహిత్య మత వ్యాపార సంబంధాల హేతువు కావచ్చు. దాడులు కావచ్చు. పాలకసంస్కృతి ఆచారాల అనుకరణలు కావచ్చు. సాహిత్యం సంస్కృతీపరిణామాల అవగాహనకు ఆధారభూతంగా ఎలా నిలుస్తుందో వైవిధ్యభరితమైన అంశాలు మచ్చుకు కొన్ని.. ఈ పిల్ల పదహారణాల తెలుగు అమ్మాయి. పిల్ల పదం ఏనాటిది? శాతవాహన కాలంనాటి గాథాసప్తశతిలో తొలిసారి కనిపిస్తుంది. అంతకుముందే జన వ్యవహారంలో నిత్యం వాడుకలో ఉన్న పదం. అంటే ఒక పదం వెనుక వేల ఏళ్ళ చరిత్ర ఉన్నట్లే కదా. మరి పదహారణాల తెలుగు అమ్మాయి అని ఎందుకనాలి? పదిహేడు అనవచ్చు. పద్నాలుగు అనవచ్చు, 20 అణాలు అనవచ్చు కదా! నిజాం కాలంలో ఉన్న ద్రవ్య మారకం ఇది. అణా అంటే ఆరు పైసలు. 16 అణాలు అంటే 96 పైసలు. నిజాంకాలంలో 96 పైసలే రూపా యి కింద లెక్క. బ్రిటిషాంధ్రలో నూరుపైసలకు రూపాయి. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ ముఖ్యమంత్రి అయినప్పుడు నిజాం రుపీ ని బ్రిటిష్ రూపాయిని సమానం చేశారు. అయితే జనంలో సెంట్ పర్సెంట్ (నూటికి నూరుశాతం) అనే దగ్గర పదహారణాలు అనే జాతీయమే వాడుకలో ఉంది. మనం 25 పైసలకు చారాణా (24 పైసలు) అనీ, 50 పైసలకు (48) ఆఠాణా, 75 పైసలకు (72) బారాణా అనీ వ్యవహారానికి వాడుతూ సర్దుకున్నాం. ఇది చరిత్రలోని ఒక పరిణామానికి సాక్ష్యం. ఈ రోజు పెళ్ళిలో మాంగల్యధారణ అన్నది ప్రధానాంశం. నిజానికి ముహూర్తం అంటే నిర్దేశిత సమయమేం కాదు. దాదాపు 40 నిమిషాలు ఉంటుంది. పురోహితులు సరిగ్గా మధ్యలో ముహూర్తం పెడతారు. మన సౌకర్యం కోసం కాస్త అటూ ఇటూ అయినా పరవాలేదు. ఆ మూహూర్తంలో కూడా జిలకర బెల్లం పెట్టడమే ముఖ్యం తప్ప మాంగల్యధారణ కాదు. జిలకరబెల్లం, సప్తపది, హోమం ఇవే పెళ్ళికి మూలం. మాంగల్యధారణ తర్వాత కాలంలో వచ్చిన దాక్షిణాత్య ఆచారం. దీని కాలం ఎప్పటిది అని తెలుసుకోవాలంటే సాహిత్యాధారం తోడ్పడుతుంది. తిక్కన.. ఉత్తరాభిమన్యుల వివాహంలో తలంబ్రాలు పోసుకోవడాన్ని వర్ణించాడే తప్ప మాంగల్యధారణ వర్ణించలేదు. పోతన భాగవతంలో..

మ్రింగెడువాడు విభుండని
మ్రింగెడిదియు గరళమనియు మేలని ప్రజకున్
మ్రింగుమనె సర్వమంగళ
మంగళ సూత్రంబు నెంతమది నమ్మినదో (భాగవతం.8-241)

అని స్పష్టంగా మాంగల్యధారణను చెప్పాడు. అంటే తిక్కన నాటికి లేకుండా పోతనకాలం నాటికి మధ్యలో ఈ ఆచారం వచ్చి స్థిరపడిందని ఊహించాలి. లలితా సహస్రనామం అందరూ పారాయణం చేస్తుంటారు. బ్రహ్మాండ పురాణం ఉత్తరభాగంలో లలితాసహస్రనామం ఉంది. అందులో కామేశబద్ధమాంగల్య సూత్రశోభిత కంధరా అని వస్తుంది. శివుడు పార్వతిమెడలో మంగళసూత్రం కట్టాడని భావం. బ్రహ్మాండ పురాణం గుప్తుల కాలంలో రాయబడిందంటారు. మరి అప్పుడు ఈ ఆచారం ఉందా? ఉన్నట్లు ఆధారాలు లేవు. ఎవరో భక్తాగ్రగణ్యుడు లలితాసహస్ర నామాన్ని బ్రహ్మాండపురాణంలో దూర్చడంలో విజయం సాధించాడు. ఇలా మధ్యలో చేర్చిన వాటిని ప్రక్షిప్తాలని పిలుస్తాం.

చేతులారంగ శివుని పూజింపడేని -
నోరునొవ్వంగ హరికీర్తి నుడవడేని
దయయు సత్యంబు లోనుగా దలపడేని
కలుగ నేటికి తల్లుల కడుపు చేటు..

అందరికీ తెలిసిన పోతన పద్యం ఇది. సాధారణంగా అర్థం చెప్పేస్తారు. కాని ఇందులో ఒక సంస్కృతీ విశేషాన్ని పోతన నిక్షిప్తం చేశాడని గమనిస్తే మరింత ఆనందం కలుగుతుంది. అభిషేకప్రియుడు శివుడు, కనుక శివాలయానికి వెళ్ళి శివుని నెత్తి మీద నీళ్లు పోయాలి. ఎందుకు గరళతాపహరణార్థం. అది చేతులారంగ చేయాల్సిందే. విష్ణువు సంకీర్తన ప్రియుడు. అందుకే విష్ణువుకు సుప్రభాతాలు, సహస్రనామాదులు ఉంటాయి. అవన్నీ నోరు నొవ్వంగ చేయాల్సిందే. చేతులారంగ శివుని పూజింపడేని.. నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని.. అంటే అభిషేకప్రియుడు శివుడు. సంకీర్తన ప్రియుడు విష్ణువు. నమస్కారప్రియుడు సూర్యుడు. స్మరణప్రియుడు దత్తాత్రేయుడు. ఆయాదేవతల అభీష్టాల ప్రకారం పూజిస్తేనే మన అభీష్టాలు నెరవేరుతాయి.

# ధోనీ తర్వాత ఆ స్థానాన్ని భర్తీ చేసేది అతడే..



దిల్లీ: మాజీ సారథి, వికెట్ కీపర్ మహేంద్రసింగ్ ధోనీ రిటైర్మెంట్ ప్రకటించడంతో పూర్తి స్థాయిలో ఆ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారా అనే విషయం ఇప్పుడు ప్రధానాంశంగా మారింది. ఈ విషయంపై అటు క్రికెట్ వర్గాల్లో ఇటు అభిమానుల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. జట్టుకు కీపర్‌గా వ్యవహరించే క్రమంలో రిషభ్‌పంత్ గతేడాది విఫలమవ్వగా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఈ ఏడాది ఆరంభంలో కేఎల్ రాహుల్ ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాడు. దీంతో అందరి కళ్లు ఇప్పుడు అతగాడిపై పడ్డాయి. కానీ, టాప్‌ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే అతడు 50 ఓవర్ల పాటు కీపింగ్ చేయడం కూడా కష్టమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా తన యూట్యూబ్ ఛానల్‌లో స్పందించాడు. తొలుత సాహా పేరు ప్రస్తావించిన చోప్రా.. కేవలం టెస్టుల వరకే పనికొస్తాడని చెప్పాడు. 2014లో మాజీ సారథి టెస్టుల నుంచి తప్పుకున్నాక బెంగాల్ కీపర్ ఆ బాధ్యతలను స్వీకరించాడని గుర్తుచేశాడు. ఇక పరిమిత ఓవర్ల క్రికెట్ విషయానికొస్తే ఇద్దరు ఉన్నారని.. వారే కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ అని పేర్కొన్నాడు. వీళ్లిద్దరు కాకుండా భవిష్యత్‌లో సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ కూడా ఉన్నారన్నాడు.

'కేఎల్ రాహుల్ పూర్తిస్థాయి బ్యాట్స్‌మన్‌గానే కొనసాగుతాడు.. కీపర్‌గా కాదు. ఎందుకంటే 50 ఓవర్ల పాటు కీపింగ్ చేసి మళ్లీ ఓపెనర్‌గా దిగడమనేది చాలా కష్టం. కాబట్టి పంతే తొలి ప్రాధాన్యం. అతడి తర్వాత శాంసన్, ఇషాన్' అని చోప్రా వివరించాడు. అనంతరం మరో అభిమాని 'ఈసారి ఐపీఎల్‌లో అత్యంత ప్రమాదకర ఓపెనింగ్ పెయిర్?' ఎవరని అడగ్గా.. ముంబయి ఇండియన్స్ బ్యాట్స్‌మెన్ రోహిత్‌శర్మ-క్వింటన్ డికాక్ లేదా రోహిత్-క్రిస్‌లిన్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లు డేవిడ్ వార్నర్-జానీ బెయిర్‌స్టో, కింగ్స్ ఎలెవెన్ పంజాబ్‌కు చెందిన క్రిస్‌గేల్-కేఎల్ రాహుల్ జోడీ పేర్లను వెల్లడించాడు.

చివరగా మరో అభిమాని ఇంకో ప్రశ్న సంధించాడు. ఆర్సీబీలో ఈసారి ఎక్స్ ఫాక్టర్ (కీలక) ఆటగాడు ఎవరని అడ్గా.. మోయిన్ అలీ పేరును వెల్లడించాడు.

# 18 కోట్ల పాన్ కార్డులపై వేటు..?

### ఆధార్ జోడింపుపై హెచ్చరించిన అధికారులు

దిల్లీ: పాన్ కార్డులను ఆధార్ కార్డుతో మార్చి 31, 2021 లోగా లింక్ చేసుకోవాలని ఐటీ శాఖ ఇప్పటికే పలుసార్లు గుర్తు చేసిన విషయం తెలిసిందే. ఆ విధంగా లింక్ చేయని సుమారు 18 కోట్ల పాన్ కార్డులు ఉన్నాయని... గడువు ముగిసేలోగా వాటిని ఆధార్ సంఖ్యతో జోడించకపోతే నిర్వీర్యం చేస్తామని ఆ శాఖ తెలిపింది. ఒకటి కన్నా ఎక్కువ పాన్ కార్డులను ఉపయోగించే వారిని, పన్ను ఎగవేతదారులను, అధిక మొత్తాల్లో లావాదేవీలు జరిపేవారిని గుర్తించే పనిలో ఉన్నట్టు ఐటీ అధికారులు తెలిపారు. కొందరు విలాసవంతంగా ఖర్చులు చేస్తూ... పన్నులను ఎగవేసేందుకు ఒకటి కన్న ఎక్కువ పాన్ కార్డులను ఉపయోగిస్తున్నారని వెల్లడించారు. పాన్ కార్డును ఆధార్‌తో లింక్ చేస్తే, ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులు పొందే అవకాశం ఉండదని.. అందుకే లింక్ చేసుకునేందుకు వెనుకడుగు వేస్తున్నారని వివరించారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, మ్యూచివల్ ఫండ్, క్రెడిట్-డెబిట్ కార్డులు వంటి వ్యవస్థల ద్వారా జరిగే భారీ లావాదేవీలను గుర్తించి... ఆ వ్యయాల తీరుపై కూడా ఐటీ శాఖ నిఘా పెట్టనుంది. ఈ క్రమంలో స్టేట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్సియల్ ట్రాన్సాక్షన్ (ఎస్ఎఫ్టీ) సహాయంతో సంబంధిత వ్యక్తులను గుర్తించనున్నారు. సుమారు 130 కోట్ల జనాభాలో కేవలం కోటిన్నర మంది మాత్రమే ఆదాయపన్ను చెల్లిస్తున్నారని ప్రధాని ఇటీవల ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పన్ను చెల్లింపు దారుల సౌలభ్యం కోసం.. "పారదర్శక పన్ను విధానం...నిజాయితీపరులకు గౌరవం (ట్రాన్సపరెంట్ ట్యాక్సేషన్...హానరింగ్ ద హానెస్ట్)" అని ఆదాయ పన్ను శాఖ పోర్టల్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా పన్ను చెల్లింపు కోసం ప్రజలు కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఈ చర్యను చేపట్టామని ఆయన అన్నారు. దీనిద్వారా పన్నుల విధానం సులభం, పారదర్శకం కానుందని.. అదేసమయంలో పౌరులు కూడా బాధ్యతాయుతంగా పన్నులు చెల్లించాలని, తద్వారా దేశ ప్రగతికి చేయూతనివ్వాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

# లాభాల్లో ముగిసిన మార్కెట్లు

ముంబయి: దేశీయ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. వ్యాక్సిన్‌పై ఆశలతో అంతర్జాతీయ మార్కెట్లు సహా దేశీయ మార్కెట్లు లాభాల్లో పయనించాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. లాభాలను కొనసాగించినప్పటికీ ఒడుదొడుకులకు లోనైంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎన్టీపీసీ వంటి ప్రధాన షేర్ల అండతో లాభాల్లోకి వెళ్లింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు చివరి గంటలో అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో ఇంట్రాడే లాభాలను చివర్లో కోల్పోయింది. చివరికి 214.33 పాయింట్ల లాభంతో సెన్సెక్స్ 38,434.72 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 66.50 పాయింట్లు లాభంతో 11,378.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 74.84గా ఉంది. నిఫ్టీలో ఎన్టీపీసీ, ఏషియన్ పెయింట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హీరో మోటోకార్ప్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు లాభాల్లో పయనించాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్, హిందాల్కో, ఓఎన్‌జీసీ, భారతీ ఎయిర్‌టెల్, టాటా స్టీల్ షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇతర ఆసియా మార్కెట్లు సైతం లాభాల్లో ముగిశాయి.

# మరోమారు కత్తి మహేష్ అరెస్టు



*నారాయణగూడ: సామాజిక మాధ్యమాల వేదికగా శ్రీరాముడిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలతో పోస్టులు చేయడంపై ఇటీవల కత్తి మహేష్‌ను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే ఫిబ్రవరి నెలలోనూ ఇలానే సామాజిక మాధ్యమాల ద్వారా చేసిన వ్యాఖ్యలపై జాంబాగ్‌కు చెందిన ఉమేశ్‌కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ కేసులో గురువారం మహేష్‌ను మరోమారు అరెస్టు చేశామని సైబర్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రావు తెలిపారు.*

# సమయం కవి

## పల్లలే సౌభాగ్యాలంట

పెంచిన తల్లి పంచల్లో వుంది
కనికారం కడవల్నిండా వుంది
కంచాల్లో తిండి పుష్టిగా తినమంటుంది
పల్లెల్లో ఆమాటుంది.
పండగ, పబ్బం - ఇంటింట
ప్రతి యింట - చుట్టాలంట
పల్లె సంపద - బతుకులు పంట
ఇంటింట - ఆనందాలంట.
పద్యం చదివితే...
మళ్ళీ, మళ్ళీ ఫలకాలంటు
ఈలలుతో ఉత్సాహలెంతెంతో
పౌరాణిక నాటకాలు పల్లెల్లో యింకెంతో
బతుకులు బాట - పల్లె, పేటల్లో
దానాలకు చల్లని - చేతుల్లు
చేతార నిండంట
చేతార పెట్టినవాడు
పల్లె, పేటంట.
పల్లె, పేటలు, కళకళలాడే రోజులు వస్తున్నాయ్
పల్లెలు కేమి కొరదే లేదని పిద్దాం
చూడముచ్చటగ - పల్లెలు- అనిపిద్దాం
గాంధీ చెప్పిన మాటలు
పల్లె, పేటలు సౌభాగ్యలంట.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం


మాసం : భాద్రపద; తిథి : చవితి రా.12.01; హస్త రా.11.57; ఉ.వ.9.22ల 10.51.

శనివారం 22-08-2020

**మేషం** : సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు. **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివా హితులకు అనుకూలం. కొత్త పరిచ యాలు ఏర్పడతాయి. **మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి. **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసు కుంటుంది. వాహన యోగం పొందు తారు. **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. **కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. **తుల** : ప్రేమి కుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపు నపుడు మెల కువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కల యిక ప్రయోజనకరంగా ఉంటుంది. **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగ స్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చు కుంటారు. **ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగాలలో బాగా అభివృద్ధి చెందు తారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి. **మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్ములను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవ తారు. **కుంభం** : నిరు ద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందుతారు.

# విశ్వసిస్తేనే భగవద్దర్శనం

## సంకీర్తన



భగవంతుడు సాధు రక్షణార్థం, ధర్మ సంస్థాపనార్థం ఏ రూపంలోనైనా గోచరించగలడు. అదే భగవంతుని అవతార విశిష్టత. ఆయనను సంపూర్ణంగా విశ్వసించక పోతే బాధపడక తప్పదు. విశ్వసిస్తే ఆత్మగత సంబంధం ఏర్పడుతుంది. దేవుడి శక్తి మనలో నిండి ఉంటుంది. కనుక అప్పుడు ఎవరిలోనైనా దైవత్వం కనపడుతుంది. ఇలాంటి భావం అందరిలో ఏర్పడకపోవడానికి కారణం, దేవుడు లేడని కాదు మనకు దేవుడు కనపడాలన్న కోరిక బలంగా లేకపోవడం. కోరికలు మహారాజును కూడా కటిక పేదవాడిగా మార్చగలవు.

కనుక భక్తులు కోరికలకు దూరంగా భగవంతుడికి దగ్గరగా ఉండేం దుకు ప్రయత్నించాలి. మనకు అవసరమైనవన్నీ భగవంతుడే అడక్కుండా సమకూరుస్తాడు. మనం కోరుకున్న కోరికలలో ఏవైనా తీర లేదంటే అవి మనకు మేలు చేయనివని దేవునికి అనిపించి ఉండాలి.

అందుకే పరమాత్మ మనకు అనుగ్రహించలేదని తెలుసుకోవాలి. ఈనాడు భగవంతుని గురించి వినడానికి ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. అయినా వారిలోని అశాంతిని పారదోలు కోలేకుండా వున్నారు. ఎన్నో ఉపదేశాలు వింటున్నారు. ఎన్నో సేవాకార్యక్రమాలు వ్యక్తిగతంగా, సామాజిక పరంగా చేస్తున్నారు. అయినా వారిలో శాంతి లేదు.

వినడమొక్కటే సరిపోదు. భక్తితో భగవంతుడిని సేవించినప్పుడే బ్రతుకు పునీతమవుతుంది. మనః పూర్వకంగా భగవంతుణ్ణి ధ్యానించే వారికి అసంతృప్తి అనేది వుండదు. తన గురించి మనకెంత తెలుసునని ఆయన ఆలోచించడు,

ఆయన కోసం మనమెంత తపిస్తున్నామనేదే ఆయన వీక్షణ. దేవుడు మన భక్తి విషయంలో సదా మేల్కొనేట్టుగా మన పూజలు వుండాలి. అంతేగానీ ఉన్నాడో లేడోనని పది మందిని పోగేసి మీమాంసలు చేయవద్దు. సంశయాత్ము లకు భగవంతుడు సందేహాస్పదుడే! దైవ కార్యా లకు వచ్చే విఘ్నాలను దైవమే పోగొట్టాలి.

తన శక్తి పైన గాక పరమాత్మ శక్తి పైన ఆధారపడి జీవించే వాడు భక్తుడు.

మూడవ నేత్రం ముక్కంటికే గాదు, మనుష్యులందరికీ ఉంది. అదే జ్ఞాన నేత్రం. ఎవరికి జ్ఞాననేత్రం తెరుచు కుంటుందో వారు గర్వాన్ని దగ్ధం చెయ్యగలరు.

సర్వం జ్ఞాన ప్లవే నైవ వృజినం సంతరిష్యసి జ్ఞానమనే తెప్పచే పాపరాశిని దాటగలవని శ్రీకృష్ణుడు గీతలో బోధించాడు. భగవంతుని యందు సంపూర్ణ విశ్వాసం వుంచిన వాడికి జగమంతా వెలుగులే!



వినాయక చవితి శుభాకాంక్షలు
బెహరా వెంకటరత్నం
38వవార్డు
మహిళా నాయకురాలు
జివియంసి జోన్-3 టిఎల్ఎఫ్
అధ్యక్షురాలు

వినాయకచవితి శుభాకాంక్షలు
Ashok Mahaveer
EDUCATIONAL INSTITUTE
Courses Offered :
Direct 10th & Inter One Sitting (NIOS)
Degree : B.A., / B.Com / Comp / B.Sc / BBM BBA.
PG : M.A, / M.Com / MBA / MCA / M.Sc.,
Diploma / B.Tech.
D.No. : 48-7-67, Sri Nagar, Ramatakies Road, VSP - 16

వినాయక చవితి శుభాకాంక్షలు
కదిరి రాము
అడ్వకేట్
విశాఖపట్నం.

వినాయకచవితి శుభాకాంక్షలు
సాయి పూజా ఫౌండేషన్ చైర్మన్,
మాజీ కార్పొరేటర్
వానపల్లి రవికుమార్

వినాయకచవితి శుభాకాంక్షలు
PAVAN ENTERPRISES
Oppsite BSNL Office
Dabagardens
Visakhapatnam.

టివి టూరిజం
వినాయక చవితి శుభాకాంక్షలు
విశాఖపట్నం లో 4 సార్లు రాష్ట్రప్రభుత్వ అవార్డులు పొందిన డిజిటల్ వీడియోస్ సంస్థ కల్పిస్తున్న సువర్ణావకాశం...
మీకు కావలసిన
లఘు చిత్రాలు, వెబ్ చిత్రాలు, యాడ్స్, డాక్యుమెంటరి, ఎడిటింగ్, సాంగ్స్ చిత్రాల కొరకు సంప్రదించండి...
నూతన నటీనటులు, సినీ నిపుణులు,కళాకారులు మాతో కలసి పనిచేసేందుకు ఇదె మా ఆహ్వానం
దర్శకుడు
మణి భూషణ్
మీ ఆలోచనకు రూపం - మా చిత్రం
9848418582
మీలో ఉన్న ప్రతిభను మాకు తెలియపరచండి

వినాయకచవితి శుభాకాంక్షలు
J.C.Rama Krishna
M.A.L.L.B
Advocate
Dist Court,
Visakhapatnam.
Cell No:
99124 39360
81859 36933

వినాయక చవితి శుభాకాంక్షలు
సన్‌మూర్తి

వినాయకచవితి శుభాకాంక్షలు
Visakha AUTOMOBILES
Cell: 99898 32747
99089 63255

వినాయక చవితి శుభాకాంక్షలు
వానపల్లి రవికుమార్
సాయి పూజా ఫౌండేషన్ చైర్మన్,
మాజీ కార్పొరేటర్

వినాయకచవితి శుభాకాంక్షలు
EDITOR
LAKKOJU NOOKARAJU
M.A., (Journalism and Mass Communication).
, M.A. (Education).,
M.A. History.,
M.A.(Telugu)., Telugu Pandit (TPT)

వినాయక చవితి శుభాకాంక్షలు
శంకర్ సెలూన్ (ఏసీ)
భాస్కర్ గార్డెన్స్,
మెయిన్‌రోడ్డు, మర్రిపాలెం.
విశాఖపట్నం-530018
సెల్ నెంబర్ :
9885071617

# పేదల సాగుభూములను ఆన్‌లైన్ చేయాలి

## - విఆర్.పురంలో దళితుల నిరసన



దేవరాపల్లి : వెంకటరాజుపురంలో గతంలో పేదలకు ఇచ్చిన సాగుభూముల పట్టాలను వెంటనే ఆన్ లైన్ చేయాలని , అర్హత కలిగిన దళితులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మండలంలోని వెంకటరాజుపురం గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట లబ్దిదారు లతో శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న, మండల కార్యదర్శి సిహెచ్ రాజు ,జి ఎం పి ఎస్ జిల్లా అధ్యక్షులు గోకాడ దేముడు నాయుడు మాట్లాడుతూ 2007, 2008 , వెంకటరాజుపురం లో పేదలకు పట్టాలు మంజూరు చేయడం జరిగిందని, అధికారులు. ఆన్లైన్ చేయకుండా వదిలి పెట్టడం జరిగిందని ఆరోపించారు. దీనివలన ప్రభుత్వ నుంచి వచ్చే సంక్షేమ పథకాలు, రైతు భరోసా వంటి స్కీములు, రుణ సౌకర్యాలు పొందలేకపోతున్నారని వెంటనే ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండల కేంద్రంలో పేదలు సాగులో ఉన్న బంజరు భూములు కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు ఈకార్యక్రమంలో షేక అప్పాసాహేబ్, సబ్బి జగ్గారావు, జి గురువులు, జి గంగునాయుడు, రాములు, పరదేశి, యస్. బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ

## పెదబయలు మండలం అడుగులపుటు సచివాలయంలో నిరసన



విశాఖపట్నం : ప్రతి కుటుంబానికి రూ 7500 లు 6 నెలలు ఇవ్వాలి. 2.మనిషికి నెలకి 10 కేజీల బియ్యం, ఆహార సరుకులు ఇవ్వాలి. 3 .ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పెంచాలి. 4 ప్రతి రోజు కులిపనికి రూ 600 ఇవ్వాలి మరియు కొత్త జాబ్ కార్డులు 5 ఎస్.సి.ఎస్.టి. మైనార్టీలు మహిళలపై దాడులను అరికట్టలి 6 కార్మ చట్టాలురద్ద ప్రభుత్వ. రంగ సంస్థల పైవేటీకరణ ఆపాలి 7 నిరుద్యోగులకు నిరుద్యోగ ప్రతి ఇవ్వాలి. పరిశ్రమల్లో స్థానికులకు 75శాతం ఉపాధి కల్పించాలి. 8.అన్ని పిహెచ్ జిల్లా కరోనా టెస్టులు చేయాలి.

రోగులకు మెరుగైన వైద్యం నాణ్యమైన ఆహారం అందించాలి. 9. గిరిజన హక్కులు.చట్టాలు పరిరక్షించాలి జి.ఒ. నెం.3ను పునరుద్ధరించాలి. 10. రైతులకు గిట్టుబాటు ధర. రుణవిముక్తి కల్పించాలి కౌలు రైతులకు రుణ కార్డులివ్వాలి.

ఈ కార్యక్రమంలో కిల్లో శరభన్న, ఎమ్.కామేష్ ఎమ్.సోనధర్ వి.కామేష్, హరిరాం తదితరులు పాల్గొన్నారు.

# దివీస్ యాజమాన్యం

## ఎల్ఈడీ లైట్‌లు అందజేత



భీమునిపట్నం : బీమిలి మండలం చిప్పాడ గ్రామంలో ఉన్న దివీస్ యాజమాన్యం పెద నాగమయ్యపాలెం పంచాయతీ కి లక్షా ముప్పం ఏఐదు వేలు విలువ గల యాభై ఎల్ ఈ డీ లైట్ లు ఎం పి డీ ఓ వెంకట రమణ కు దివీస్ సీ ఎస్ ఆర్ ఆఫీసర్ నాగరాజ్ అంద జేశారు. ఈ కార్యక్రమం లో ఇ వో పి ఆర్ అండ్ ఆర్ డీ అప్పల రాజు, గ్రామ పెద్దలు బడే దుర్గారావు, డి.పరుశురాం, పాల్గొన్నారు.

# వేచలంలో మరో రెండు పాజిటివ్ కేసులు

దేవరాపల్లి : మండలంలోని వేచలం పి హెచ్ సి పరిధిలో శుక్రవారం మరో రెండు కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు స్థానిక వైద్యాధికారి బి. హారిక తెలిపారు. దీనితో మొత్తం 24 కేసులు నమోదైందన్నారు. తాజాగా మండలంలోని కలిగొట్ల గ్రామానికి చెందిన 70 ఏళ్ళ మహిళకు, మామిడిపల్లి గ్రామానికి చెందిన 22 ఏళ్ళ యువకుడికి పాజిటివ్ నిర్ధారణ అయినట్లు ఆమె తెలిపారు. ఇద్దరిని హోమ్ క్వారెంటెన్లో ఉంచామన్నారు. 24 కరోనా పాజిటివ్ కేసులలో ఆరుగురు యాక్టివ్ లో ఉన్నారని మిగిలిన 18 మంది కరోనా వైరస్ ను జయించి ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. వినాయకచవితి పురస్కరించుకొని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కేసులు పెరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు.

# కరోనా నిబంధనలతో దర్శనం ఏర్పాట్లు



స్వయంభు విఘ్నేశ్వర ఆలయంలో కొలువైన కార్యసిద్ధి వినాయకుడు

చోడవరం : వినాయక చవితి సందర్భంగా భక్తులకు కరోనా నిబంధనలతో నే దర్శనం కల్పిస్తున్నట్లు చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి రావు తెలిపారు.

కార్యసిద్ధి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శనం కు వచ్చే భక్తులు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, అలాగే సామాజిక దూరం తప్పనిసరిగా పాటిం చాలని కోరారు.

చోడవరం పట్టణ శివారు పి ఎస్ పేట గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలను ఈనెల 22 శనివారం నుండి ఈనెల 31 సోమవారం వరకు నిర్వహించనున్నట్లు లక్ష్మీ గణపతి ఆలయ ట్రస్ట్ చైర్మన్ పుప్పాల శ్యాం ప్రసాద్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయం త్రం వేళల్లో విశేష పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. కరోనా కారణంగా ఈ ఏడాది గణేష్ మాల ధారణ, అన్న సమారాధన, స్వామి వారి తిరువీధి ఉత్సవం తదితర కార్యక్రమాలు లేదన్నారు. స్వామి వారిని దర్శించు కోవడానికి వచ్చే భక్తులు సామాజిక దూరం పాటిస్తూ మాస్కులు ధరించాలని సందర్భంగా కోరారు.

# పట్టణ ప్రజలకు భరోసా ఏది...!



కొణతాల వెంకటరావు

అనకాపల్లి : విశాఖపట్నం జిల్లాలో పట్టణ ప్రాంతంలో జీవించే కార్మికులు సుమారు ఎనిమిది లక్షలు మంది కరోనా వైరస్ తో ఉపాధి మరియు వేతనాలకు దూరమయ్యారని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొణతాల వెంకటరావు విమర్శించారు జాతీయ గ్రామీణ ఉపాధి పథకము ద్వారా గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలు జీవితాలకు భరోసా కల్పిస్తుందని కొంతమేరకు వీరికి భరోసాగా నిలిచింది పట్టణ నగర ప్రాంతాల్లోనూ కరోనా వైరస్ మూలంగా ఉపాధి కోల్పోయిన పట్టణ ప్రాంతాలకు చెందిన కార్మికులకు ఉపాధి హామీ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వెంకటరావు తెలిపారు పట్టణ ఉపాధి అంశంపై స్పష్టమైన విధానం తీసుకోవడం లేదు ఉపాధి హామీ పథకాన్ని గ్రామాల్లో ఎలాగైతే రోజు కూలీ వేతన పద్ధతులను అనుసరిస్తూందో ప్రభుత్వం నగరాలకు పట్టణాలకు వర్తింపజేస్తే తప్ప నిరుద్యోగం ఆకలి బాధలు తీరేలాగా కనిపించడం లేదని కరోనా ప్రారంభమైన సందర్భంలో మార్చి ఏప్రిల్ నెలల్లో లాక్ డౌన్ ఉండడంతో కొన్ని సంస్థలు ముందుకు వచ్చి ఆహారాన్ని పేదలకు అందించారని ఇప్పుడు అటువంటి పరిస్థితి లేకపోవడం వల్ల పనిచేయడానికి పనులు లేక కనుక్కోవడానికి డబ్బులేక ఆర్థిక ఇబ్బందులతో సతమత మ వుతున్నారని వెంకటరావు తెలిపారు గతంలో దొరికిన పని సైతం పట్టణాల్లో కార్మికులకు లభించడం లేదు ఈ మేరకు విశాఖపట్నం అనకాపల్లి నర్సీపట్నం చోడవరం ఎలమంచిలి భీమిలి పాయకరావుపేట వంటి చోట్ల మొత్తంగా లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు పనిమనుషులు తోటల్లో గృహాల్లో కార్మికులుగా పనిచేసే వారంతా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు సన్నగిల్లి దిక్కుతోచక కుటుంబాలను ఆర్థిక ఇబ్బందులతో ఉంచుకోవలసిన దుస్థితి ఏర్పడుతుందని జిల్లా పారిశ్రామిక విభాగ లెక్కల ప్రకారం విశాఖ జిల్లాలో అసంఘటిత కార్మికులు వివిధ షాపులు భవన నిర్మాణలు ఇంటి పని వాళ్ళుగా ఉంటున్న కార్మికులు ఎనిమిది లక్షల మంది ఉన్నారని ప్రభుత్వ లెక్కలు తెలియజేస్తున్నాయి జనం చేతిలో డబ్బుంటే సరుకులు కొనుగోలు చేస్తారని దీంతో మందగించిన వ్యాపారాలు సాగుతాయని పర్యవసానంగా ఉత్పత్తి కార్యకలాపాలు వేగం పుంజుకుంటాయి ఉపాధి పెరుగుతుందని వేతనాలు దొరుకుతాయని మొత్తంగా ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని వెంకటరావు తెలిపారు ప్రజల చేతుల్లో డబ్బుంటే పోషకాహారం తింటారని రోగ నిరోధక శక్తి పెరుగుతుందని కొరోనా వైరస్ ఇతర వ్యాధులు ప్రజలు తట్టుకో గలుగుతారని అందుకే కార్మికులకు నగదు బదిలీ చేసినట్లయితే ఆర్థిక వ్యవస్థ కుదుటపడుతుందని తక్షణమే కార్మిక సంక్షేమ సంఘం నుండి కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రతి కార్మికుడు కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వెంకటరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ప్రధానోపాధ్యాయులకు

## సంపాదిత సెలవులు మంజూరు చేయాలి



అచ్యుతాపురం : నాడు నేడు పనుల్లో పాఠశాలలో అభివృద్ధి పనులను ముందుండి నడిపించిన ప్రధానోపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని ఏపిటిఎఫ్ అచ్యుతాపురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి మోటూరు త్రినాథస్వామి అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పనులను పర్యవేక్షణ చేస్తున్న ఇంజినీర్లకు, ఎంఈఓ లకు, సిఆర్ పి లకు వేతనంతో పాటుగా అదనంగా ఒక్కో నెలకు రూ.5000, రూ .4000, రూ. 3000 చొప్పున గడిచిన నాలుగు నెలల కాలానికి అందిం చాలని ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేయడం అభినందనీయమన్నారు. గత నాలుగు నెలలుగా నాడు నేడు పనుల్లో పూర్తి బాధ్యత వహి స్తూ , అనేక కష్టాలు ఎదుర్కొంటు అభివృద్ధి పనులను ముందుండి నడిపించిన ప్రధానోపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని త్రినాథస్వామి కోరారు.

# ఘనంగా వైసీపీ యువ నాయకుడు వంశీరెడ్డి పుట్టినరోజు వేడుకలు

భీమునిపట్నం : జీవీఎంసీ 2 వార్డులో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి శిల్లా కరుణాకర్ రెడ్డి, వైసిపి కార్పొరేటర్ అభ్యర్థిని సరళరాణి ల తనయుడు వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు పిల్లి ప్రసాద్ మరియు సీనియర్ నాయకులు చిప్పాడ వెంకటేష్ ఆధ్వర్యంలో శిల్లా వంశీ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . పార్టీ నాయకులు గజమాలలతో, శాలువతో వంశీ రెడ్డి ని సత్కరించారు .వంశీ కి పుష్పగుచ్ఛము లతో తమ అభినందనలు తెలియజేశారు. అనంతరం వంశీ రెడ్డి కేక్ కట్ చేసి అందరికి అందజేశారు . పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ, నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్న వంశీ రెడ్డి రాబోయే కాలంలో గొప్ప నాయకుడిగా కీర్తిప్రతిష్టతలు సంపాదించాలని, రాబోయే కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షను వెలిబుచ్చారు. అనంతరం చిన్న గొల్లపాలెం గ్రామంలో డొప్ప శ్రీను, వియ్యపు కనకరాజు, ఆధ్వర్యంలో 60 మంది పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు ,పెన్నులను, శిల్లా వంశీ రెడ్డి చేతుల మీదగా అందజేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలను అందజేయడం చాలా సంతోషంగా ఉందని శిల్లా వంశీ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీతల వెంకట అప్పారావు, సరగడ నాగిరెడ్డి, ఎక్స్ కౌన్సిలర్ ఉప్పాడ నాగేశ్వరావు, చిల్లా రంగారెడ్డి, కంచు బోయిన వెంకట్రావు ,జగన్నాథ ఎల్లాజీ ,శిల్లా సూర్యనారాయణ, శ్రీ రాములు, తెడ్లపు అప్పలరాజు ,వాసుపల్లి నరేంద్ర, తదితర నాయకులు కార్యకర్తలు మహిళలు యువతీ యువకులు పాల్గొన్నారు.



నాగవంశ సాంస్కృతిక వేదిక అధ్యక్షులు ముని శ్రీరామకృష్ణ ౧ వినాయకచవితి సందర్భంగా వినాయక ప్రతిమలు పంపిణీ జరిగింది. దాసన్న పేట, నాగవంశపు వీధిలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మట్టి గణేష్ ప్రతిమలను, కరోనా బారినుండి రక్షణ కు శానిట్రీజెర్లు, మాస్కులు ఉచితంగా పంపిణీ చేశారు.

# బీజేపీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో

## మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ




భీమునిపట్నం : భీమిలి పాత బస్టాండ్ దగ్గర జీవిఎంసి 3 వ వార్డు బీజేపీ అధ్యక్షులు లయన్. డా.సత్తరవు వాయు నందన రావు ఆధ్వర్యంలో ఐదువందల మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ప్రముఖ న్యాయవాది ఎన్. జనార్ధనారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని అన్నారు.

కరోనా ప్రభావం ఎక్కువగా ఉన్నందున అందరూ ఇంట్లోనే పూజలు చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో...

1,2వ వార్డుల బిజేపి మహిళా నాయకులు ఎం లీలావతి, గనివాడ. పార్వతి, ఎస్సీ మోర్చా నాయకులు సంజీవ్, 3 వ వార్డు బీజేపీ నాయకులు రాజ్ పురోహిత్ కుమార్, ముమ్మిడిశెట్టి సునీల్, పల్లా భరత్ కుమార్, పి.రాజేంద్రప్రసాద్, కె.రాజారావు, ఎస్.మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్లు పథకం కింద మంజూరు చేస్తున్న స్థలం లే అవుట్

## లెవెలింగ్ పనులు పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ జి.లక్ష్మీశ



పెద్దాపురం : రాష్ట్రంలో ఇళ్లు లేని ప్రతీ పేద కుటుంబానికి ఇళ్ల స్థలం పంపిణీ చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారు. ఇందులో భాగంగా గురువారం పెద్దాపురం మండలంలో 11 గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు కేటాయించిన రామేశ్వరం మెట్ట ఆదిత్య కళాశాల ఎదురుగా ఉన్న లేఅవుట్ స్థలాలను రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు, మైన్స్ ఎడి రంగకుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో స్థలాల లెవెలింగ్ పనులు సంపూర్ణంగా చేయకపోవడం జేసీ గమనించారు. ఈ లెవెలింగ్ పనుల మట్టికి సంబంధించి టెక్నికల్ సర్వే చేపట్టి రెండు రోజులలో నివేదికను పంపాలని మైన్స్ ఎడి రంగకుమార్ ను ఆదేశించారు. అనంతరం 11 గ్రామాలకు సంబంధించిన వివరాలను ఆర్డీవో ఎస్.మల్లిబాబును ప్రశ్నించగా ఈ స్థలంలో మండలానికి చెందిన తాటిపర్తి గ్రామానికి 232 మందికి, చంద్రమాంపల్లి 170, కాండ్రకోట 355, దివిలి 417, తిరుపతి 111, ఉలిమేశ్వరం 88, తూర్పుపాకలు 91, మర్లవ 156, గుడివాడ 70, సిరివాడ 79, పులిమేరు 158 తో కలిపి 1927 మంది లబ్ధిదారులకు ఇక్కడ ఇళ్ల స్థలాలు కేటాయించినట్లు ఆర్డీవో తెలిపారు. అనంతరం జెసి మొత్తం లే అవుట్ అంతటా తిరిగి పరిశీలించి, అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజనల్ సర్వే అధికారిణి జోషీలా, విఆర్వో బాబా, గనుల శాఖ కార్యాలయ సూపర్ వైజర్, సిబ్బంది, సచివాలయ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.



29వ వార్డ్ వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణ రావు శుక్రవారం వార్డులో మార్వాడీ స్ట్రీట్ లో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని ఆ ఏరియా వాలంటీర్ ని పిలిపించి తక్షణమే ఈ సమస్య పరిష్కారం చేయాలని ఆ ఏరియా వాలంటీర్‌కి ఆదేశించడం జరిగింది.



31వ వార్డు లో శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద పర్యావరణాన్ని పరిరక్షించే మట్టి గణపతి విగ్రహాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, వార్డు కార్యదర్శి సారిపల్లి మహేష్, కృష్ణ, శ్రీనివాసరావు, బాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## వాగులో కొట్టుకుపోయిన గిరిజనుడు..

### లభ్యం కానీ ఆచూకీ..!

కొయ్యూరు : కొయ్యూరు మండలం యు.చీడిపాలెం పంచాయతీకి చెందిన ఓ గిరిజనుడు వాగు దాటుతూ వాగులో కొట్టుకుపోయాయి. ఇంత వరకు అతని ఆచూకీ లభ్యం కాలేదు. వివరాల్లోకి వెళితే చీడిపాలెం పంచాయతీ నీలవరం గ్రామానికి చెందిన పంపా మంగ్ల(45) గురువారం నిత్యావసర సరుకులు తీసుకువెళ్లడానికి పలక జీడీ వచ్చి, తిరిగి గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో పలకజీడీ నుండి నీలవరం కాలువలో ప్రమాదవశాత్తు కొట్టుకుపోయాడు. నిన్నటి నుండి ఎంత వెతికినా ఆచూకి దొరకలేదు. ఇతనికి భార్య చంద్రమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి కనపడకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని సాయం అందించాలని కోరుతున్నారు. చుట్టుపక్కల సుమారు 15 గ్రామాలు ప్రజలు నిత్యావసర సరుకులు తీసుకువెళ్లడానికి పలకజీడీ వస్తుంటారు. వాగుపై బ్రిడ్జి నిర్మించి గిరిజన గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గతంలో కూడా రేవులకోట గ్రామానికి చెందిన వెంకట్రావు అనే వ్యక్తి కూడా వాగు దాటుతుండగా చెందారని మాజీ సర్పంచ్ చంద్రకళ తెలిపారు. అధికారులు గిరిజన ప్రజల కష్టాలు తెలుసుకొని బ్రిడ్జీలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సొంత నిధులతో

## కాజ్‌వే కు మరమత్తు



దేవరాపల్లి : స్థానిక శారదానది పై నిర్మించిన తాత్కాలిక కాజ్ వే కు భారీ రంధ్రాలు పడి ప్రజలు రాకపోకలకు అవస్థలు పడడం చూసి స్థానిక రాధా ఎర్త్ మీవర్స్ యజమాని మాధవ్ స్పందించారు. తన సొంత నిధులతో వంతెన మరమత్తు పనులు చేపట్టి శభాష్ అనిపించుకున్నారు. ఎవరో... వస్తారని.. ఏదో చేస్తారని ఎదురు చూసే మారు, తన వంతు సాయంగా గ్రామంలో వృధా మట్టిని సేకరించి గోతులను పూడ్చి చదును చేశారు. ప్రజలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా డ్రోజర్తో శుభ్రం చేసి, మళ్ళీ రహదారిలా తీర్చిదిద్దారు. ఆయన సాహసాన్ని స్థానికులు మెచ్చుకున్నారు.

## వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అమ్మవారికి మూల, మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11 గం॥లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను చల్లపల్లి.ప్రసాద్ శర్మ, కొంపెల్ల మూర్తి, చిట్టెం నగేష్ మరియు వేద పండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఈరంకి జగన్నాధరావు ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం తీర్థ ప్రసాదములు అందజేశారు.

## యూరియా కోసం

## బారులు తీరిన రైతులు



దేవరాపల్లి : మండలంలోని దేవరాపల్లి, కలిగొట్ల, ములకలాపల్లి పి ఏ సి ఎస్ పరిధిలో రైతులు యురియా కోసం రైతులు బారులు తీరారు.ఇప్పటికే రైతులు ఖరీఫ్ నాట్లు వేసి ఉన్నారు. వీటికి ఎరువు కొట్టేందుకు ఎదురు చూస్తున్న రైతులకు మూడు పి ఏ సి ఎస్ ల పరిధిలో శుక్రవారం ఒకేసారి అమ్మకాలు చేపట్టారు. వీటి కోసం రైతులు తోపులాటలు దిగారు.

యురియా అందరికి అందుతుందని, ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని కార్యదర్శులు తెలియజేయడంతో రైతులు శాంతించారు. మండలంలోని మూడు శాఖలకు మొత్తం 3 వేల 444 యురియా బస్తాలు వచ్చాయని ఆ శాఖ కార్యదర్శులు ఎన్. కనకారావు, ఆర్. వెంకటరావు తెలిపారు. దేవరాపల్లికి 822, కలిగొట్ల 1556, ములకలపల్లికి 1066 బస్తాలు రాగా, అవసరం మేరకు యూరియాను అందుబాటులో ఉంటాయన్నారు.

## నేటి నుంచి

## అర్బన్ క్రూయిజర్ బుకింగ్స్

విశాఖపట్నం : టయోటా కిర్లోస్కర్ ఇటీవల విడుదల చేసిన సరికొత్త అర్బన్ క్రూయిజర్ బుకింగను ఈ నెల 22 నుంచి ప్రారంభించనున్నట్టు సంస్థ సేల్స్ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నవీన్ సోనీ వెల్లడించారు. కే సీరీస్ 1.5 లీటర్ ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజన్లో లభించే ఈ వాహనం మరింత శక్తితో పాటు, ఇంధనాన్ని ఆదా చేస్తుందని ఆయన అన్నారు. ఎల్ఈడీ ఫాగ్ ల్యాంప్స్, వెడ్జ్ కట్ డైనమిక్ గ్రిల్, ఎల్ ఈడీ డీఆర్ఎల్ ఇండికేటర్లు దీనికి అదనపు ఆకర్షణగా ఆయన పేర్కొన్నారు. రూ. 11 వేల ముందస్తు చెల్లింపుతో టయోటా భారత్ డాట్ కామ్ వెబ్ సైట్ ద్వారా వాహనాన్ని బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

## ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

చోడవరం : పట్టణంలోని ముత్తూట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 200 మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు ఉచితంగా అందజేశారు.

పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించాలని ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ నాయుడు, సిబ్బంది నాగేశ్వరరావు, అప్పారావు, కుప్పిలి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.



వినాయక మట్టి ప్రతిమలను ఉచితంగా అందజేస్తున్న ముత్తూట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సిబ్బంది

## కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరు మండలం డౌనురూ పంచాయితీ ముళ్ళుమెట్ట గ్రామంలో శుక్రవారం సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు కు నిరసన తెలియజేశారు. కార్మిక హక్కుల చట్టాలు కాపాడాలని, జిఒ నెంబర్ 3ని పునరుద్ధరించాలన్నారు. కరోనా వైరస్ వలన లాక్‌డౌన్‌తో నష్టపోయిన ప్రజలకు నెలకి రూ.7500 ఇవ్వాలని, ప్రతీ మనిషికి 10 కేజీల బియ్యం ఇవ్వాలన్నారు. కార్మిక చట్టాలను కాపాడాలన్నారు. కరోనా వైరస్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఉపాధి హామీ పని 200 రోజులకు పెంచాలని కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.అంజన్న, సీతారామయ్య, గణపతి, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గొలుగొండ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని గొలుగొండ పిహెచ్‌సి వైద్యాధికారి కె.ధనలక్ష్మీ అన్నారు. ప్రస్తుత వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, కొద్దిపాటి జ్వరం వచ్చిన వెంటనే పిహెచ్‌సి సిబ్బందిని సంప్రదించాలని ఆమెకోరారు. కరోనా వ్యాధి పట్ల కూడా అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

ప్రస్తుత సీజన్‌లో మరిగించిన తాగునీటినే అందరూ తాగాలని సూచించారు.

## మనస్సు దోచే... మన్యం అందాలు

**- ప్రకృతి హెూయలు... జలపాతాల సిరులు - మైమరిపించే.. మేఘాల పందిర్లు**




ఆహ్లాదపరిచే జల'ధార'



పచ్చని కౌగిలిలో... అలరిస్తున్న మంచు తెరలు..



మన్యం సిగలో ... అందాల లోగిలి..



ఇదో మాయాదీవి లాంటి, మాయ 'రూపం' మన్యం జలపాతం



పచ్చదనాన్ని చీల్చుకొని... పరవళ్లు తొక్కుతున్న సాగునీటి కాలువ

దేవరాపల్లి: విశాఖ మన్యం అందాలు... పర్యాటకుల మనస్సు దోచేలామైమరిపిస్తున్నాయి. మాన్యంపై ప్రకృతి గీసిన చిత్రాలను చేస్తే చిత్రకారులు సైతం ఆశర్యపోవాల్సిందే.

పచ్చని కొండల నడుమ మేఘాల పందిర్లు కంటికి కనువిందు చేస్తాయి.

సాయం సంధ్య వేళలో మన్యం అందాలతో మనసు పరవశించిపోతుంది.

చల్లని వాతావరణం, పచ్చని పరిసరాలు, ఎత్తైన కొండలు, లోతైన లోయలు, వంపులు తిరిగి ప్రవహించే నదులు, ముచ్చట గొలిపే జలపాతాల హెూయలు... మధురానుభూతిని కలిగిస్తాయి. ప్రకృతి ఒక అందమైన ప్రపంచాన్ని మన కన్నుల ముందు ఆవిష్కరిస్తుంది.

మన్యం అందాలపై ఎంత వర్ణించిన మాటలు చాలవు అన్న రీతిన ఉంటుంది... ఈ చిత్రాలు చూస్తే....

# హౌసింగ్ స్కీంలు మంజూరు చేయాలి : గంటా నూకరాజు



భీమునిపట్నం : పేదవాడి సొంతింటి కళను వై సిపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నారని భీమిలి డివిజన్ టీడీపి అధ్యక్షుడు గంటా నూకరాజు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...

.వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నప్పటికి నేటికి హౌసింగ్ స్కీం మంజూరు చేయక పోవడం, గత ప్రభుత్వం హయాంలో మంజూరయి మధ్యలో నిలిచిపోయిన హౌసింగ్ బిల్లులను పెండింగ్ పెట్టడం చాలా అమానుషమైన చర్యగా గంటా నూకరాజు అభివర్ణించారు. కొత్తగా హౌసింగ్ మంజూరు కాకపోగా పెండింగ్ బిల్లులను కూడా చెల్లించలేదని గంటా నూకరాజు అన్నారు. ఆదేవిధంగా పేదలకు హౌసింగ్ పట్టాలు ఇస్తామని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దగ్గరనుండి మాటలు చెప్తూ వస్తున్నారని అన్నారు.

ఇప్పటికైనా మేల్కొని అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని గంటా నూకరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు . అదేవిధంగా జిల్లాలో కలెక్టర్, హౌసింగ్ డి.ఈ. లు కలుగచేసుకొని పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపి నాయుకులు మారోజు సత్యవర ప్రసాద్, కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కాసరపు ఎల్లాజి, వాసుపల్లి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# జాప్ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమల పంపిణీ




విశాఖపట్నం : కరోనా మహమ్మారి వీరవిహారం చేస్తున్న తరుణంలో పాత్రికెయ మిత్రులందరు తగిన జాగ్ర త్తలు తీసుకొని వినాయక చవితి వేడుకను జరుపు కోవాలని జర్నలిస్ట్ అసోసి యేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేఏఆర్ పాత్రుడు పిలుపు నిచ్చారు. ఈ రోజు జాప్ విశాఖపట్నం యూనిట్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు మట్టి వినాయక ప్రతిమలను అందచేసారు.ఈ సందర్భంగా పాత్రుడు మాట్లాడుతూ వార్తలకోసం ఎంతో రిస్కు తీసుకుని విధులు నిర్వహిస్తున్నామని,ప్రభుత్వం పాత్రికేయులకు తగిన ఆరోగ్య,ఆర్థిక భద్రత కల్పించాలని కోరారు. ఎన్యూజె ఉపాధ్యక్షుడు ఎన్.నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో ఎప్పటికప్పుడు తాజాసమాచారాన్ని ప్రజలకు తెలియచేసేది పాత్రికేయులేనని కొనియాడారు.జాప్ విశాఖపట్నం అధ్యక్షుడు సింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పండుగను ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు.జాప్ ఉత్తరాంధ్ర ఇంచార్జి బిఎస్ఎస్ శశి మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలగనివిధంగా వినాయక చవితి పండుగను చేసుకోవాలని కోరారు.జాప్ విశాఖపట్నం ఉపాధ్యక్షుడు సునీల్ మాట్లాడుతూ స్వాతి ప్రమోటర్స్ సహకారంతో సభ్యులందరికీ ప్రతిమలను అందచేసినట్లు చెప్పారు. స్వాతిప్రమోటర్స్ అధినేత కృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.మరో ఉపాధ్యక్షుడు కేఎమ్ కీర్తన్ మాట్లాడుతూ కొవిడ్ నిభంధనలు సరించి పూజలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ జగన్మోహన్,ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మదన్ కింతాడ తదితరులు పాల్గొన్నారు.

# 'ఆదిపురుష్'.. సీత పాత్రలో కీర్తి సురేశ్?





హైదరాబాద్ : యంగ్‌రెబల్ స్టార్ ప్రభాస్.. తానాజీ దర్శకుడు ఓం రౌత్ దర్శకత్వంలో 'ఆదిపురుష్' అనే భారీ ప్రాజెక్టును ప్రకటించాడు. ఇందుకు సంబంధించి పోస్టర్ కూడా నిన్న విడుదలైన సంగతి తెలిసిందే. ఈ చిత్ర పోస్టర్‌ను ప్రభాస్ షేర్ చేసిన తరువాత సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. అప్పటి నుంచి ఈ చిత్రం గురించి ఏదో ఇక వార్త నెట్టింట చక్కర్లు కొడుతూనే ఉంది. చారిత్రాత్మక నాటకంగా వస్తున్న ఈ 3డీ యాక్షన్ డ్రామాలో ప్రభాస్ రాముడి పాత్రలో నటిస్తున్నట్లు తెలియగా.. సీత పాత్ర కోసం జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేశ్ పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అయితే ఈ విషయమై సినిమా నిర్మాతల నుంచి ఇంకా ఎలాంటి అనౌన్స్‌మెంట్ రాలేదు. టీ-సిరీస్ పతాకంపై భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో దీన్ని తెరకెక్కించ నున్నారు.

కీర్తిసురేశ్ ప్రస్తుతం మహేశ్‌బాబు హీరోగా నటిస్తున్న 'సర్కారువారి పాట'లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు ప్రభాస్ రాధాకృష్ణ దర్శకత్వంలో 'రాధే శ్యామ్' చిత్రంలో నటిస్తుండగా, 'మహానటి' దర్శకుడు నాగ్ అశ్విన్‌తో కూడా మరో చిత్రం చేయనున్నాడు.

# ప్రపంచవ్యాప్తంగా స్తంభించిన గూగుల్ సేవలు

ఢిల్లీ : గూగుల్ సేవలు స్తంభించి పోవడంతో ప్రపంచ దేశాల్లోని గూగుల్ యూజర్లు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే ఉద్యోగుల ఆఫీస్ వర్క్ కు ఆటంకం కలిగింది. ఒకరోజులో పదుల సంఖ్యలో ఫైళ్లను ఒకరితో ఒకరు షేర్ చేసుకోవాల్సి ఉంటుంది. అందుకు జీమెయిల్ అటాచ్‌మెంట్ సర్వీస్ గానీ, గూగుల్ డ్రైవ్ ఫైల్ అప్‌లోడ్ సర్వీస్ గానీ ఉపయోగిస్తుంటారు. కానీ గురువారం రోజున ఈ రెండు సర్వీస్‌లూ స్తంభించిపోయాయి. దీంతో వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న ఉద్యోగులందరూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో సోషల్ మీడియా వేదికగా జీమెయిల్ గురించి యూజర్లందరూ ఫిర్యాదులు చేశారు. అధికారిక జీమెయిల్‌ను ట్యాగ్ చేస్తూ పోస్టులు చేశారు. దీంతో జీమెయిల్ సర్వీస్‌లో కొంత అసౌకర్యం ఏర్పడిందని గూగుల్ అంగీకరించింది. సమస్యను గురువారం సాయంత్రంలోగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చింది. ప్రపంచమంతటా కాకుండా భారతదేశం, యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్, న్యూజిలాండ్ దేశాల్లో మాత్రమే ఈ సర్వీస్ స్తంభించిపోయినట్లు విశ్లేషకులు అంటున్నారు. ఈ పరిస్థితి




ప్రపంచవ్యాప్తంగా జీమెయిల్ సేవలకి అంతరాయం ఏర్పడింది . రెండు నెలల్లో జీమెయిల్ షట్ డౌన్ అవ్వడం ఇది రెండోసారి. జూలై నెలలో కూడా యూజర్లు లాగిన్ అవ్వలేకపోయిన సంగతి తెలిసిందే.

## గాన గంధర్వుడు కోలుకోవాలి : తమిళనాడులో ప్రార్థనలు

చెన్నై: కరోనా బారిన పడి చెన్నైలోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్న ప్రముఖ సినీ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం కోలుకోవాలని కోరుతూ తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా సామూహిక ప్రార్థనలు జరిగా యి. ఈ కార్యక్రమంలో సాధారణ ప్రజలతోపాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

చెన్నైలో జరిగిన కార్యక్రమానికి సూపర్‌స్టార్ రజినీకాంత్, దర్శకుడు భారతీరాజా, సంగీత దర్శకులు ఇళయరాజా, ఏఆర్ రెహమాన్, సినీ గేయ రచయిత వైరముత్తు, అపోలో చైర్మన్ సీ ప్రతాపరెడ్డి, అలనాటి నటి సరోజాదేవి తదితరులు హాజరయ్యారు. బాలసుబ్రమణ్యం చికిత్స పొందుతున్న ఎంజీఎం దవాఖాన వద్ద పిల్లలు, యువత సాయంత్రం ఆరు గంటలకు బారులు తీరారు. సేలం, మదురై, తంజవూర్, ఈరోడ్, కోయంబత్తూరు తదితర పట్టణాలు, నగరాల్లో ప్రార్థనలు జరిగాయి.

రజినీకాంత్, కమల్ హసన్, విజయ్ అభిమానులు కూడా ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. బాలసుబ్రమణ్యం చిరకాల మిత్రుడైన భారతీరాజా గాయకుడు త్వరగా కోలుకోవడానికి ఒక్క నిమిషం ప్రార్థనలు చేయాలంటూ బుధవారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

మరోవైపుఎస్పీ బాలు కోలుకోవాలని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పూజలు నిర్వహించారు.

# ఘనంగా వన మహోత్సవం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంపై ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్ శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆయన సత్యదేవుని దర్శించుకుని, అనంతరం దేవస్థానమునకు ఉపాధి హామీ పథకంలో సమకూర్చిన మొక్కలను రత్న గిరికి చేరుకునే గిరి ప్రదక్షిణ రోడ్డులో మొక్కలను నాటారు.అదేవిధంగా మామిడి,మారేడు తదితర మొక్కలను దేవస్థానము వంశ పారంపర్య ధర్మకర్త ఐవి. రోహిత్,దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర. త్రినాధరావు,డిప్యూటీ ఈవో ఈరంకి జగన్నాధ రావు, ఏసి రమేష్ బాబు, పిఆర్వో కొండలరావు, శంఖవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జె.రాంబాబు తో పాటు దేవస్థానం సిబ్బంది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన ఈ వన మహోత్సవం కార్యక్రమం అంతా దేవస్థానం వేద పండితుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా జరిగింది.

# అర్జున్ అవార్డ్ గ్రహీత కాపు తేజం రంకి రెడ్డి సాత్విక్‌కు అభినందనలు



కాకినాడ రూరల్ : అమలాపురం పట్టణానికి చెందిన కాపు తేజం, యువ కెరటం, రంకి రెడ్డి సాత్విక్‌కు క్రీడలలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన అర్జున్ అవార్డ్‌కు ఎంపిక కావడం పట్ల జిల్లా కాపు సద్భావన సంఘం తరపున జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వాసిరెడ్డి ఏసుదాసు జిల్లా కార్యదర్శి బసవ ప్రభకరరావు మాట్లాడుతూ...

ఈ కాలంలో చదువులతో పాటు క్రీడలు, విద్యార్థి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని, అలాగే తమ కుటుంబానికి, పుట్టిన ఊరికి, రాష్ట్రానికే కాకుండా యావత్ దేశానికే పేరు తెచ్చిన ఘనత సాత్విక్ దేనని, ప్రతి ఒక్క కాపు యువత పట్టుదలతో సాత్విక్‌ని ఆదర్శంగా తీసుకొని ఎదగాలన్నారు. ఈ సందర్భంగా సంఘం కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.

# అధికారులు స్పందించి సమస్యలు పరిష్కారించాలి

## సిఐటియు ఉపాధ్యక్షురాలు బేబి రాణి

కాకినాడ : కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ 10 వ రోజు విరామ సమయంలో జరిగిన ఆందోళనలో సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి. బేబి రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీజీహెచ్‌లో అనేక రోగాల మధ్య సేవలు అందిస్తున్న శానిటేషన్ వర్కర్స్ ఆందోళన చేయకుండా ఏనాడూ వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు.ఒక ప్రక్క కార్మికులు కూడా కోవిడ్ బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పారిశుద్ధ్య కార్మికులకు ప్రకటించిన రూ.18వేల జీతం జీజీహెచ్ శానిటేషన్ వర్కర్స్‌కు అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తోందన్నారు. ఎక్కడో ఉన్న కాంట్రాక్టర్‌లు శానిటేషన్ కాంట్రాక్టు పొంది,సబ్ కాంట్రాక్టర్‌లకు ఇవ్వడం వల్ల కార్మికుల కనీస వేతనాలు అమలు కావడం లేదని, జీతం కూడా ఏనాడు సకాలంలో చెల్లించడం లేదన్నారు. పౌష్టికాహారం తీసుకుని కోవిడ్ నుండి రక్షణ పొందాలని ప్రభుత్వమే ప్రకటనలు ఇస్తుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఇతర వృత్తుల వారి కంటే ఎక్కువ పౌష్టికాహారం తీసుకోవాలని అయితే జీతాలు అందుకు తగిన విధంగా ఉండాలన్నారు. జీజీహెచ్ శానిటేషన్ వర్కర్స్ న్యాయమైనడిమాండ్‌లు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.

# సినీ కార్మికులకి మరోసారి సాయం : చిరంజీవి



లాక్‌డౌన్ సమయంలో సినీ కార్మికుల పరిస్థితులు పడుతున్న ఇబ్బందులని గమనించి వారికి సాయం చేసేందుకు మెగాస్టార్ చిరంజీవి ఆధ్వర్యంలో కరోనా క్రైసిస్ ఛారిటీ (సీసీసీ) ఏర్పాటైన సంగతి తెలిసిందే. దీనికి ఇండస్ట్రీకి సంబంధించి పలువురు ప్రముఖులు భారీగా విరాళాలు అందించారు. ఈ సీసీసీ ద్వారా ఇప్పటికే రెండు సార్లు వేల మంది కార్మికులకి సాయం అందించారు. మూడో సారి కూడా అందించబోతున్నట్టు చిరు వీడియో ద్వారా పేర్కొన్నారు. షూటింగ్స్ ప్రారంభం కాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. వారి కోసం సీసీసీ తరపున మూడో సారి కూడా సాయం చేసేందుకు సిద్ధమయ్యాం. పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించాం . రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు పదివేల మందికి అందిస్తున్నాం. అందరు మీ మీ ఫ్యామిలీతో జాగ్రత్తగా ఉండండి. క్లిష్ట పరిస్థితుల నుండి గట్టెక్కాలని, మళ్ళీ మన పనులని ఆనందంగా చేసుకొనే రోజులు రావాలని ఆ వినాయకుడిని ప్రార్థించండి అంటూ చిరు వీడియోలో పేర్కొన్నారు.

# మహారాష్ట్రలో గణేశ్ ఉత్సవాలను అనుమతించలేం : సుప్రీంకోర్టు

హైదరాబాద్: ఈ ఏడాది మహారాష్ట్రలో గణేశ్ ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహించేందుకు అనుమతి ఇవ్వలేమని సుప్రీంకోర్టు పేర్కొన్నది. ఉత్సవాల నిర్వహణ వేళ జనం భారీగా గుమ్మికూడే అవకాశాలు ఉన్నట్లు కోర్టు తెలిపింది. కరోనా వైరస్ నేపథ్యంలో అటువంటి అనుమతి ఇవ్వలేమని చీఫ్ జస్టిస్ ఎస్ఏ బోబ్డే తెలిపారు. గణేశ్ చతుర్థి ఉత్సవాలు అంటేనే భారీ జనసమూహామని సీజే చెప్పారు. జన ప్రవాహాన్ని అదుపు చేయలేం కాబట్టి.. వినాయకుడి వేడుకలకు అనుమతి ఇవ్వలేమని కోర్టు చెప్పింది. జైన ఆలయాలను తెరిచేందుకు అనుమతి ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారించిన కోర్టు ఈ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే మహారాష్ట్రలోని దాదర్, చెంబూర్, బైకులా జైన ఆలయాలను తెరిచేందుకు మాత్రం కోర్టు అనుమతి ఇచ్చింది. పూర్తి నిబంధనల మధ్య ఆలయాలను తెరవాల్సి ఉంటుంది.

గణేశ్ ఉత్సవాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వమే తుది నిర్ణయం తీసుకోవచ్చు అని కోర్టు వెల్లడించింది.

# యూఏఈ బయలుదేరిన ధోనీసేన



*చెన్నై: క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సందడి మొదలైంది. ఐపీఎల్ - 13వ సీజన్ కోసం ఆటగాళ్లు, సహాయ సిబ్బంది యూఏఈకి పయనమవుతున్నారు. కింగ్స్ ఎలెవన్ పంజాబ్, రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆటగాళ్లు గురువారమే యూఏఈ చేరుకున్నారు. తాజాగా మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్టు శుక్రవారం యూఏఈకి బయలుదేరింది. చెన్నై ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది తదితరులు యూఏఈకి పయనమయ్యారు. టీమ్ సీనియర్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మాత్రం జట్టుతో పాటు వెళ్లట్లేదు. సెప్టెంబర్ 19 నుంచి యూఏఈలోని మూడు (దుబాయ్, అబుదాబి, షార్జా) వేదికల్లో ఐపీఎల్ జరుగనుంది.*

## రైతులకు సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం

# రైతు భరోసా కేంద్రాలు

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు





విశాఖపట్నం : రైతులకు సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు నెల కొల్పుతున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం నాడు ఆయన విశాఖపట్నం జిల్లా లోని భీమిలీ నియోజకవర్గం ఆనందపురం మండలంలోని పాలవలస, బోణీ గ్రామంలో రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం పద్మనాభం మండలం లోని గంధవరం గ్రామంలో రైతు భరోసా కేంద్రానికి, ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు.

"వైఎస్సార్ చేయూత" చెక్ ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ 18 గేట్లు ఎత్తివేత

నాగార్జునసాగర్: శ్రీశైలం నుంచి దిగువకు నీరు విడుదల చేస్తుండటంతో నాగార్జునసాగర్‌కు భారీ వరద ప్రవాహం కొనసాగుతోంది. మొత్తం 4,07,570 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. 18 గేట్లను పైకెత్తి 1,67,153 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులకు గానూ.. ప్రస్తుతం 586.04 అడుగుల నీరు ఉంది. జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలుకాగా.. ప్రస్తుతం 300.32 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మరోవైపు కృష్ణానది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు జిల్లా కలెక్టర్ కోరారు. చేపలు పట్టేందుకు, పశువులు మేపేందుకు నదీ ప్రాంతంలోకి వెళ్లొద్దని అన్నారు.

ముంపు ప్రాంతాల వారికి సహాయం కోసం కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం

# పర్యావరణాన్ని కాపాడడం అందరి బాధ్యత



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో 50వార్డు, మాధవధార కూడలి వద్ద శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలు,వ్రత సంకల్ప పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని వారి చేతులు మీదుగా మట్టి వినాయక విగ్రహాలు,వ్రత సంకల్ప పుస్తకాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా శ్రీ కె.కె రాజు మాట్లాడుతూ దేవతలలో ఆది గురువు అయిన వినాయకుడిని పూజించడం మన హిందు సాంప్రదాయమనిమట్టి వినాయకులతో పూజలు చేయడం ద్వారా కాలుష్య నివారణ జరుగుతుందనిఈ సంవత్సరం కరోనా ప్రభావం ఎక్కువగా ఉండటం వల్ల అందరూ ఇంట్లోనే కరోనా జాగ్రత్తలు పాటిస్తూ పూజలు చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో 50వార్డు అధ్యక్షురాలు పి.సునీత, విశ్వనాధారాజు, కృష్ణారావు మాస్టర్, యస్.రాము, యం.లక్ష్మి, సుమతి,సరస్వతి,రామకృష్ణ,లక్ష్మణ్,శివాజీ,మణికంఠ,ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్ సహా ఐదుగురికి ఖేల్‌రత్న



దిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాదికి క్రీడా పురస్కారాలు ప్రకటించింది. రెజ్లర్ సాక్షి మాలిక్, వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చానుకు అర్జున పురస్కారాలు ఇవ్వడానికి నిరాకరించింది. మొత్తం 27 మందికి అర్జున, ఐదుగురికి ఖేల్‌రత్న ఇస్తున్నామని తెలిపింది. విశ్రాంత న్యాయమూర్తి ముకుందమ్ శర్మ నేతృత్వంలోని పురస్కారాల ఎంపిక కమిటీ మొత్తం 29 మందికి అర్జున, ఐదుగురికి ఖేల్‌రత్న ప్రతిపాదించింది. 2016 రియో ఒలింపిక్స్‌లో కాంస్యం అందించిన సాక్షి మాలిక్, 2017 వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ ఛాంపియన్ మీరాబాయి చాను పేర్లనూ అర్జునకు ప్రతిపాదించింది. తుది నిర్ణయం మాత్రం క్రీడామంత్రి కిరణ్ రిజిజుకు వదిలేసింది. సాక్షి, మీరాబాయి గతంలోనే ఖేల్‌రత్న అందుకోవడంలో ఎంపిక కమిటీ నిర్ణయంపై కొందరు పెదవి విరిచారు. అత్యున్నత పురస్కారమైన ఖేల్‌రత్న వచ్చాక అంతకన్నా తక్కువ విలువైన అర్జున ఎందుకని ప్రశ్నించారు. కాగా కమిటీ ప్రతిపాదించిన ఐదుగురికీ కేంద్రం ఖేల్‌రత్నకు ఎంపిక చేయడం గమనార్హం. క్రికెటర్ రోహిత్ శర్మ, రెజ్లర్ వినేశ్ ఫొగాట్, పారాలింపిక్ స్వర్ణపతక విజేత మరియప్పన్ తంగవేలు, టీటీ క్రీడాకారిణి మనికా బాత్రా, మహిళల హాకీ సారథి రాణి రాంపాల్‌కు పురస్కారాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సాధారణంగా పురస్కారాలను రాష్ట్రపతి భవన్‌లో జాతీయ క్రీడా దినోత్సవమైన ఆగస్టు 29న అందిస్తారు. ఈ సారి కొవిడ్-19 ఉండటంతో వర్చువల్‌గా వేడుక నిర్వహించనున్నారు.

### అర్జున విజేతలు వీరే

ఆర్చరీ - అతను దాస్, అథ్లెటిక్స్ - ద్యుతీచంద్, బ్యాడ్మింటన్ - సాత్విక్ సాయిరాజ్, బ్యాడ్మింటన్ - చిరాగ్ చంద్ర శేఖర్ శెట్టి, బాస్కెట్ బాల్ - విశేష్ భ్రిగువంశీ, బాక్సింగ్ - సుబేదార్ మనీష్ కౌశిక్, లోలినా బోర్కే, క్రికెట్-దీప్తి శర్మ, ఇషాంత్ శర్మ, ఇక్వెస్ట్రియన్ -సావంత్ అజయ్ అనంత్, ఫుట్‌బాల్- సందేశ్ జింగాన్, గోల్ఫ్- అదితి కౌశిక్, హాకీ- ఆకాష్ దీప్ సింగ్, హాకీ-దీపికా, కబ్బడి-దీపక్, ఖో-ఖో-సరికా సుధాకర్, రోయింగ్ -దత్తూన్, పారా షూటింగ్- మనీశ్ నర్వాల్

# ఉపాధి హామీ పథకం పనులను శతశాతం పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్



విశాఖపట్నం : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన నిర్మాణపనులు నెలాఖరుకు పూర్తిగా ప్రారంభించి, మార్చి నెలాఖరుకు శతశాతం పూర్తి చేయాలని జిల్లా కలక్టరు వి.వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వుడా చిల్డ్రన్ ఎరీనా సమావేశమందిరంలో డ్వామా, పంచాయతీరాజ్, ఐ.టి.డి.ఎ., పంచాయతీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వై.ఎస్.ఆర్. హెల్త్ క్లినిక్, అంగన్వాడి కేంద్రాల భవనాలు ప్రహరీల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్య మిస్తున్నదని, ముఖ్యమంత్రి వీటి నిర్మాణాలపై శ్రద్ధవహిస్తూ ఎప్పటి కప్పుడు పనులు పురోగతిని తెలుసుకుంటున్నారని తెలిపారు.

అంతే కాకుండా ప్రభుత్వ అనుమతి పొందిన మిగిలిన పనులను కూడా పూర్తి చేయాలన్నారు. పథకాల వారీగా పనులను సమీక్షిస్తూ జిల్లాకు రూ.447 కోట్ల పనులు మంజురయ్యాయని, డిశంబరు నాటికి రూ.284 కోట్లు పనులు పూర్తిచేయుటకు ప్రణాళిక సిద్ధం చేశారని, మార్చి నాటికి మిగిలిన రూ.163 కోట్ల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళిక తయారు చేసు కోవాలన్నారు. ప్రతి గురువారం పనుల పురోగతిని సమీక్షిస్తామని, మండల వారీగా ప్రతి వారం లక్ష్యం ప్రతిపాదించుకొని పూర్తి చేయాలన్నారు. సున్నా శాతం ఖర్చు చూపిస్తున్న అసిస్టెంటు ఇంజనీర్లకు షోకాజు నోటీసు జారీచేయాలని ఆదేశించారు. వారంరోజులలో వారికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నిర్మాణాలు పూర్తి చేయడంతో పాటు పూర్తయిన పనులకు బిల్లులను ఎప్పటి కప్పుడు సమర్పించాలన్నారు. ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి డా. వెంకటేశ్వర్, పంచాయతీరాజ్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు సుధాకరరెడ్డి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు ఇ. సందీప్, జిల్లాలో జరుగుతున్న పనుల పురోగతిని గూర్చి కలక్టరుకు వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు గోవిందరాజులు, జిల్లా పంచాయతీ అధికారి వి. కృష్ణకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంటు ఇంజనీర్లు, డిఎల్.పి.ఒ.లు పాల్గొన్నారు.

## సీఎం వైఎస్ జగన్ శ్రీశైలం పర్యటన రద్దు



అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీశైలం పర్యటనను రద్దుచేసుకున్నట్లుగా శుక్రవారం సీఎంఓ అధికారులు వెల్లడించారు. వరుసగా రెండో ఏడాది శ్రీశైలంలోకి వరదనీరు భారీగా వస్తున్న నేపథ్యంలో రాయలసీమ సహా వివిధ ప్రాజెక్టులకు తాగు, సాగునీటి అవసరాలకు నీటి తరలింపు సహా, ప్రాజెక్టు వద్ద పరిస్థితులను సమీక్షించేందుకు, అక్కడ పూజలు నిర్వహించేందుకు ఇవాళ (శుక్రవారం) ముఖ్యమంత్రి శ్రీశైలం వెళ్లాల్సి ఉంది. అయితే శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉన్న ఎడమగట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో గత రాత్రి అగ్నిప్రమాదం సంభవించిన విషయాన్ని సీఎంఓ అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జల విద్యుత్ కేంద్రంలో చిక్కుకుపోయిన వారిని రక్షించడానికి సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని సీఎంకు వివరించారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో అక్కడకు వెళ్లి పూజలు నిర్వహించండం, సమీక్షా సమావేశాలు నిర్వహించడం సబబుకాదని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. తెలంగాణ విద్యుత్ కేంద్రంలో జరిగిన ప్రమాదం పట్ల సీఎం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిక్కుకుపోయిన వారు సురక్షితంగా బయటపడాలని ఆకాంక్షించారు. ఏపీ ప్రభుత్వం నుంచి, యంత్రాంగం నుంచి ఎలాంటి సహాయం కోరినా వెంటనే వారికి అందించాలని సీఎం ఆదేశాలు జారీచేశారు. ఈ నేపత్యంలో శ్రీశైలం పర్యటనను రద్దుచేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఇవ్వాళ్టి సీఎం శ్రీశైలం పర్యటనను రద్దుచేస్తున్నట్టుగా సీఎం అధికారులు వెల్లడించారు.

## 'చంద్రబాబు డైరెక్షన్‌లో రఘురామకృష్ణరాజు'

### మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆరోపణ



తిరుమల : వినాయక చవితి పండగపై ప్రతిపక్షాలు, నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు చేస్తున్న ఆరోపణలను దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఖండించారు. కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజల శ్రేయస్సు కోసమే వినాయ చవితి ఉత్సవాలను ఇంట్లోనే జరుపుకోవాలని ప్రభుత్వం సూచించిందన్నారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని మంత్రి దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ..

వినాయక చవితి ఉత్సవాలపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. కరోనా మహమ్మారి నుంచి ప్రజలను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పండితులు, మత పెద్దలతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కరోనా వైరస్ కారణంగా ఇప్పటి వరకు అన్ని పండగలను ఇళ్లలోనే చేసుకున్నట్లు ఆయన గుర్తు చేశారు. ఈ విషయంపై ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేయెద్దని సూచించారు.

నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు గత ఐదు నెలలుగా తన సొంత నియోజకవర్గానికి కూడా రాలేదని విమర్శించారు. దిల్లీలో కూర్చుని మాట్లాడటం కాదు.. అంత ప్రేమ ఉంటే సొంత నియోజకవర్గానికి వచ్చి వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొనాలంటూ మండిపడ్డారు.

రఘురామ కృష్ణరాజు.. చంద్రబాబు డైరెక్షన్‌లో మాట్లాడుతున్నారని ఆరోపించారు. కొవిడ్ ప్రొటోకాల్ ప్రకారం పూజలు చేసుకుని ప్రజలు సురక్షితంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు.

# ఐపీఎల్ 2020 కొత్త లోగో !

ముంబై: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)-2020 టైటిల్ స్పాన్సర్‌గా ఫాంటసీ గేమింగ్ ఫ్లాట్‌ఫాం 'డ్రీమ్ 11'తో బీసీసీఐ ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది ఐపీఎల్-13వ సీజన్ టైటిల్ స్పాన్సర్‌షిప్ కోసం డ్రీమ్ 11 రూ.222కోట్లకు బిడ్ వేసి హక్కులను దక్కించుకున్నది. ఈ నేపథ్యంలో గత టైటిల్ స్పాన్సర్ వివో స్థానంలో డ్రీమ్ 11 సింబల్‌ను ఐపీఎల్-2020 లోగోలో చేర్చారు. కొత్త లోగోను ముంబై ఇండియన్స్ జట్టు తమ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ ఏడాది ఐపీఎల్ యూఏఈ వేదికగా వచ్చే నెల 19 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు జరగనుంది. కింగ్స్ ఎలెవన్ పంజాబ్, రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆటగాళ్లు గురువారమే యూఏఈ చేరుకోగా.. ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు శుక్రవారం బయల్దేరనున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు ఈ వారాంతంలో పయనం కానున్నాయి. సెప్టెంబర్ 19 నుంచి యూఏఈలోని మూడు (దుబాయ్, అబుదాబి, షార్జా) వేదికల్లో ఐపీఎల్ జరుగనుంది.

## రైనాను మెచ్చుకున్న మోదీ.. థ్యాంక్స్ చెప్పిన క్రికెటర్

హైదరాబాద్: క్రికెటర్ సురేశ్ రైనా రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. రైనా సేవల్ని ప్రశంసిస్తూ ప్రధాని మోదీ క్రికెటర్‌కు లేఖ రాశారు. ఈ నేపథ్యంలో రైనా తన ట్విట్టర్‌లో స్పందించారు. తనను మెచ్చుకుంటూ లేఖ రాసినందుకు ప్రధాని మోదీకి రైనా థ్యాంక్స్ చెప్పారు. దేశం కోసం ఆడినప్పుడు రక్తం, చెమట చిందిస్తామని, దేశ ప్రధాని మా సేవల్ని గుర్తించి ప్రశంసించడం కన్నా గొప్ప విషయం ఏమీ ఉండదని రైనా తన ట్వీట్‌లో తెలిపారు. వినమ్రంగా ప్రధాని ప్రశంసలను స్వీకరిస్తున్నట్లు రైనా తెలిపారు. బ్యాటింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ రైనా అద్భుతమైన ప్రదర్శన కనబరిచినట్లు ప్రధాని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. 2011 వరల్డ్‌కప్ టోర్నీలో.. అహ్మదాబాద్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ను తిలకించానని, ఆ మ్యాచ్‌లో రైనా పాత్రను మరిచిపోలేనని ప్రధాని తన లేఖలో గుర్తు చేశారు. వ్యక్తిగత ప్రతిష్ట కోసం నువ్వు ఆడలేదని, జట్టు కోసం, దేశం కోసం ఆడావంటూ రైనాను ప్రధాని కీర్తించారు. మాజీ కెప్టెన్ ధోనీతో పాటు రైనా కూడా ఆగస్టు 15న రిటైర్మెర్ ప్రకటించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com